Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 112 Issue No :112 | గురువారం Thursday | జనవరి 01, 2026 01 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఫాదర్ అరెస్ట్ రాజ్యాంగ స్వేచ్ఛను హరించడమే

### పినరయి విజయన్


ప్రజాభూమి ప్రతినిధి, కొట్టాయం : బలవంతపు మతమార్పిడి ఆరోపణలపై ఫాదర్ అరెస్ట్ రాజ్యాంగ స్వేచ్ఛను హరించడమేనని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫాదరర్ సుధీర్, ఆయన భార్యతో పాటు పదిమంది సహచరుల అరెస్ట్‌పై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం ఎక్స్ వేదికగా స్పందించారు. వారి అరెస్ట్ తీవ్ర ఆందోళన కలిగించిందని అన్నారు. ఈ అరెస్ట్ మైనారిటీలు లక్ష్యంగా విభజనకు ఆజ్యం పోసేందుకు సంఘ్పరివార్ అనుసరిస్తున్న ఆందోళనకరమైన విధానానికి చిహ్నామని, గతంలో జబల్‌పూర్‌లో ఇదే తరహా ఘటనను చూశామని అన్నారు. ఇటువంటి చర్యలు రాజ్యాంగ స్వేఛనే హరిస్తున్నాయని అన్నారు. ఫాదర్ సుధీర్ గత ఐదేళ్లుగా మహారాష్ట్రలో ఉంటున్నారు. క్రిస్మస్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు, ఇతర మిషనరీలతో కలిసి స్థానికంగా ఒక నివాసానికి చేరుకున్నారు. ఆహ్వానించిన వ్యక్తి పుట్టినరోజు కూడా కావడంతో అక్కడ వేడుకలు జరుపుకుంటున్నారు.

- మిగతా 2లో..

## కొత్త ఏడాది మీకందరికీ మంచి జరగాలి

### ఏపీ సీఎం చంద్రబాబు

- నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్
- ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్నామన్న సీఎం చంద్రబాబు
- తమ ప్రభుత్వం ఇప్పటి వరకూ 50వేల కోట్లకు పైగా పింఛన్ల కోసం ఖర్చు చేసినట్లు వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్న లక్షలాది మంది లబ్ధిదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 'ఎక్స్' వేదికగా సందేశం విడుదల చేశారు. ప్రతి ఒక్కరి జీవితంలో మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, పింఛను సొమ్మును లబ్ధిదారుల ఇళ్ల వద్దకే ఒకరోజు ముందుగా అందజేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా ఇప్పటివరకు పింఛన్ల కోసం రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు.డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మందికి పింఛన్లు అందించేందుకు రూ.2743 కోట్లను విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

2 లో



## లోకేశ్ మార్క్

### విద్య, ఐటీ, నైపుణ్యంలో ఏపీ దూకుడు

- రికార్డు సమయంలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ పూర్తి
- అమరావతిలో క్వాంటం వ్యాలీ, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు
- రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్న ఐటీ శాఖ
- 4 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, 1.45 లక్షల మందికి ఉద్యోగాలు
- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు.. కేంద్రం ప్రశంసలు
- అంతర్జాతీయంగా ఏపీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, నైపుణ్యాభివ ృద్ధి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో ఈ మూడు కీలక శాఖల్లో అమలు చేస్తున్న సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయి. ఒకవైపు విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూనే, మరోవైపు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించింది.

2 పేజీలో..

## సహజ ప్రసవం ద్వారా 4.8 కేజీల శిశువు జననం

- అనకాపల్లి జిల్లా ఆసుపత్రి వైద్య బృందం ఘనత
- 4 గంటలపాటు శ్రమించడంతో తల్లీబిడ్డ క్షేమం
- ఇదే స్ఫూర్తిని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

అనకాపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి అసాధారణ, అరుదైన ఘటనకు వేదికగా నిలిచింది. ఈ ఆసుపత్రిలో సూపర్ స్పెషాల్టీ సదుపాయాలు లేకున్నా వైద్యులు శ్రమతో కూడుకున్న ప్రసవాన్ని కూడా సహజంగా జరిపారు. దీంతో పండంటి మగ బిడ్డకు తల్లి జన్మనిచ్చింది. శిశువు బరువు 4.8 కేజీలు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈమెకు ఇది రెండో కాన్పు. వైద్య సిబ్బంది చొరవను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలని సూచించారు.

2 పేజీలో..





## మోడీ పాలనలో 'ఉపాధి'కి తూట్లు

### ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మోడీ పాలనలో కోట్లాది మంది పేదలకు ఉపాధిని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మోడీ తీసుకొచ్చిన కొత్త చట్టంతో ఉపాధి హామీలో ఉపాధి లేనట్లేనన్నారు. ఉమ్మడి అప్పటి కాంగ్రెస్ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేత ృత్వంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి రాష్ట్రంలో బీజం పడిందన్నారు. కరువు పనుల్లో నాడు దేశానికి రోల్ మోడల్‌గా మన రాష్ట్రం నిలిచిందన్నారు. వలసలను నివారించి పేదల కొనుగోలు శక్తి పెంచడానికి, వ్యవసాయానికి సాయంగా ఉండేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడిందని పేర్కొన్నారు.

## పోలవరం ప్రాజెక్టులో 18నెలల్లో 13 శాతం పనులు పూర్తి చేశాం

- నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేశాం
- జనవరి మొదటి వారంలో వెలిగొండ పనులను పరిశీలించనున్న సిఎం
- జలవనరుల శాఖ సమీక్ష లో మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : పోలవరం పనుల పురోగతిని కళ్ళుండి చూడలేని కబోదిలా వైఎస్ఆర్సిపి పార్టీ తయారైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందరరేగా మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ళ అధికారం ఇస్తే 2 శాతం పనులు మాత్రమే చేయగలిగారని, అలాంటప్పుడు, ఆపార్టీ పోలవరం పనుల గురించి మాట్లాడటం, విమర్శలు చేయడం విడ్డూరం కాకపోతే మరి ఏమిటన్నారు. 2014 -19 హాయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం పనులు72 శాతం పూర్తయిన విషయాన్ని మంత్రి రామానాయుడు ఈ సందరరేగా గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 13 శాతం పూర్తి చేయగలిగామన్నారు. మొత్తంగా చూస్తే పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. పోలవరం పనులు పరుగులు పెడుతున్న విషయాన్ని ఆయన వివరించారు. 2027 సంవత్సరం చివరికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణ, శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు నిర్దేశిత గడువు కంటే ముందుగా, అంటే 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తిచేయాలని ఆయన సూచించినట్లు చెప్పారు. వాస్తవాలు ఇలా ఉండగా, పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో చెప్పలేమని అసెంబ్లీ సాక్షిగా చేతులెత్తేసిన వైయస్సార్సీపి ప్రభుత్వం హయాంలోని ఇరిగేషన్ మంత్రులు, సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి జగన్ ఈరోజు మాట్లాడటానికి అనర్హులన్నారు.

వివరాలు 2లో..

## శిక్షణలోని కానిస్టేబుళ్లకు స్టైఫండ్ పెంపు

### జీఓ ఎంఎస్ 183 విడుదల




ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : నూతనంగా రిక్రూట్ అయి శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు నెలవారీ స్టైఫండ్‌ను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు బుధవారం జీఓ ఎంఎస్ నెంబరు 183ని విడుదల చేసింది. ఇప్పటి వరకు శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు రూ.4,500 చెల్లిస్తుండగా, ప్రభుత్వం దానిని రూ.12 వేలకు పెంచింది. శిక్షణకు ఎంపికైన కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో స్టైఫండ్ పెంపు గురించి సిఎం చంద్రబాబు ఇటీవల ప్రకటన చేసిన విషయం తెలిసిందే.

## ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరిక

### ఆ మూడు ఘటనలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరణ

- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులకు దిశానిర్దేశం
- ద్రాక్షారామం శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్ట్
- నంద్యాల ఆలయంలో వెండి వస్తువుల మాయంపై విచారణాధికారి నియామకం
- సింహాచలంలో భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై ఎఫ్ఐఆర్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్రంలోని దేవాలయాల్లో ఎలాంటి అక్రమాలు, అపచారాలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతకు భంగం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

2 పేజీలో..

ప్రజాభూమి
గురువారం, జనవరి 01, 2026


## సంపాదకీయం

# ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !



మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది. లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఏపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్‌ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

# ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరిక



ఇటీవల రాష్ట్రంలోని ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఆలయాల్లో చోటుచేసుకున్న వరుస ఘటనలపై బుధవారం ఆత్మకూరులో మీడియాతో మాట్లాడుతూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా ఘటనలపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ సందర్భంగా మూడు ప్రధాన ఘటనలపై తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. కోనసీమ జిల్లా ద్రాక్షారామం భీమేశ్వరాలయం వెలుపల ఉన్న శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి అరెస్ట్ చేశామని, ఆలయ సిబ్బందిపై కక్షతోనే ఆ వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలిపారు. అక్కడ వెంటనే నూతన శివలింగాన్ని ప్రతిష్టించినట్లు పేర్కొన్నారు.అలాగే, నంద్యాల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీవి పెట్టిన వ్యవహారంపై కర్నూలు డిప్యూటీ కమిషనర్‌తో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యుల నుంచి వెండి ఆభరణాలను రికవరీ చేస్తామని స్పష్టం చేశారు. ఇక సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు వచ్చినట్లు ఫిర్యాదు చేసిన భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన ఉద్యోగిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించామని వెల్లడించారు. ఆలయాల పరిరక్షణ, భక్తుల భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ముక్కోటి ఏకాదశి నాడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గుర్తు చేశారు.

# లోకేశ్ మార్క్

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రాష్ట్ర విద్యావ్యవస్థను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మంత్రి లోకేశ్ అనేక కీలక నిర?యాలు తీసుకున్నారు. ఐదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ, కేవలం 150 రోజుల రికార్డు సమయంలో 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేశారు. పైరవీలకు తావులేకుండా 'టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్' ద్వారా పారదర్శకంగా బదిలీలు చేపట్టారు. విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు 'నో బ్యాగ్ డే', క్రీడలు, జీవన నైపుణ్యాలపై దృష్టి సారించారు. ఉపాధ్యాయులపై భారం మోపిన 45 యాప్‌లను తొలగించి, ఒకే యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న 'లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్' (LEAP) వంటి కార్యక్రమాలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సైతం ప్రశంసలు కురిపించారు. వీటితో పాటు, రాజకీయాలకు అతీతంగా విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష? విద్యార్థి మిత్ర' పేరుతో విద్యా కిట్లను అందించారు.ఐటీ, ఎలక్ట్రానిక్స్‌లో భారీ పెట్టుబడులు ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా, దీని కోసం క్వాంటం కంప్యూటింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. టీసీఎస్, కాగ్నిజెంట్, డైకిన్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. ముఖ్యంగా, రూ.87,520 కోట్ల భారీ పెట్టుబడితో రైడెన్ ఇన్ఫోటెక్ (గూగుల్) డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఏడాది జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏకంగా రూ.1.22 లక్షల కోట్ల విలువైన 52 అవగాహన ఒప్పందాలు (MoU) కుదిరాయి. దీని ద్వారా 2.32 లక్షల మందికి ఉపాధి లభించనుందని అంచనా.నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన విద్యా, ఐటీ రంగాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు నైపుణ్యాభివృద్ధి శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ఏడాది 4.10 లక్షల మంది యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వగా, వారిలో 1.45 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,483 జాబ్ మేళాలు నిర్వహించి 99,665 ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (OMCAP) ద్వారా జర్మనీ, జపాన్ వంటి దేశాలకు నర్సులు, ఇంజనీర్లను పంపే కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లను ఆధునీకరించి పరిశ్రమలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. అభ్యర్థుల నుంచి ఉపాధి కల్పన వరకు అన్ని సేవలను ఒకేచోట అందించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఏఐ-ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది.

# సహజ ప్రసవం ద్వారా 4.8 కేజీల శిశువు జననం



**ఇదే ఆస్పత్రిలో రూపవతికి తొలి కాన్పు**

పెందుర్తి ప్రాంతానికి చెందిన కె. రూపవతి (25) 9 నెలలు నిండడంతో నొప్పులతో మంగళవారం అర్ధరాత్రి జిల్లా ఆసుపత్రిలో చేరింది. ఈమెకు 8నెలలో నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా శిశువు బరువు 3 కేజీలుగా ఉన్నట్లు భావించారు. 9 నెలలు నిండిన అనంతరం శిశువు బరువు మరింత పెరిగినందున సిజేరియన్ లేదా సహజ ప్రసవం చేసేందుకు వైద్యులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. రూపవతికి ఇదే ఆసుపత్రి లో తొలి ప్రసవం సహజ విధానంలో జరిగింది.

**భుజాలు బయటకు రావడంలో అవరోధం**

శిశువు తల ముందుకు వచ్చినప్పటికీ భుజాలు రావడంలో సమస్య తలెత్తింది. శిశువు బరువుగా ఉన్నందున తల ముందుకు వచ్చినట్లు భుజాలు బయటకు వచ్చేందుకు సాధ్యపడలేదు. సిజేరియన్ తప్పదేమో అని అనుకున్నారు. అయితే..'వుడ్స్ కార్క్ స్క్రూ ' (మ్యాన్‌అవర్) విధానంలోని మెళుకువలను పాటించి, భుజాలు బయటకు వచ్చేలా వైద్యులు చేశారు. దీనివల్ల సిజేరియన్ కు బదులు సహజ ప్రసవం జరిగింది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. సెకండరీ ఆసుపత్రుల్లో ఇలాంటివి జరగడం చాలా అరుదు అని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు తెలిపారు. సుమారు 4 గంటలపాటు వైద్యులు డాక్టర్ సౌజన్య డాక్టర్ మానస (పీజీ థర్డ్ ఇయర్ స్టూడెంట్), స్టాఫ్ నర్సులు జగదీశ్వరి, జే.కుమారి, ఎఎన్ఎం సరస్వతి శ్రమించారని తెలిపారు.

**రిస్కు అధికంగా ఉన్నా..** ఒక్కోసారి బరువు అధికంగా ఉన్న శిశువులకు ఊపిరి తీసుకోవడం కష్టంకావొచ్చు. అలాగే తల్లికి బ్లీడింగ్ సమస్య ఎక్కువవుతుంది. ఇవికాకుండా పెర్నియల్ టియర్ (యోని చీలిక) వంటి తలెత్తే ఇతర సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకుని వైద్యులు తీసుకున్న జాగ్రత్తలవల్ల సహజ ప్రసవం సాధ్యమైంది. సాధారణంగా ఇలాంటి పద్ధతులు బోధనాసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో జరుగుతుంటాయి. వీటికి భిన్నంగా అనకాపల్లి జిల్లా అసుపత్రిలో అసాధారణ రీతిలో సహజ ప్రసవం జరగడం విశేషం. అధిక బరువు కలిగిన శిశువులను మాక్రోసోమియా కేసుగా పరిగణిస్తారు. ప్రసవ సమయంలో తల్లికి, బిడ్డకు రిస్క్ ఎదురయ్యే ప్రమాదం ఉంది. సాధారణంగా వైద్యులు 4 కేజీలు లేదా 4. 5 కేజీలు అంతకంటే ఎక్కువ బరువు కలిగిన శిశువులకు సిజేరియన్ సెక్షన్ సూచించే అవకాశాలు ఎక్కువ. కానీ, వైద్యులు చూపిన చొరవతో సహజ ప్రసవం జరిగినందున శిశువు, తల్లి ఆరోగ్యంగా ఉన్నారు.

**సహజ ప్రసవాలు పెరగాలి:మంత్రి సత్యకుమార్ యాదవ్**

నూతన సంవత్సరంలోనూ ఇటువంటి చొరవ ప్రభుత్వాసుపత్రుల్లో కొనసాగాలన్న ఆకాంక్షను వైద్య ఆరోగ్య శాఖ సత్యకుమార్ యాదవ్ వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో నెలకు 400 వరకు ప్రసవాలు జరుగతుంటే అందులో 65% నుంచి 70% వరకు సహజ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. సహజ ప్రసవాల నిర్వహణకు వైద్యులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. " పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉండే ప్రభుత్వాసుపత్రులే ముఖ్యం. ఈ పరిస్థితుల్లో అనకాపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు చూపిన చొరవ రోగుల్లో ఆత్మసైర్థ్యాన్ని నింపుతోంది. అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో డీఎన్బీ విధానంలో చదువుతున్న పీజీ విద్యార్థిని కూడా సహజ ప్రసవం జరిగేలా చేయడంలో శ్రద్ధ కనబరిచారు.. వైద్యులు, అధికారులకు అభినందనలు." అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# ఆస్తుల కోసమే కెసిఆర్ కుటుంబంలో పంచాయితీ

## పదేండ్ల కాలంలో పనిచేయకుండా అప్పులు చేశారు
## ఎటిసి సెంటర్లకు మంత్రి వివేక్ శంకుస్థాపన

**యాదాద్రి, ప్రజాభూమి ప్రతినిధి :** ఆస్తుల కోసమే బిఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో ఒక్క పైసా పని చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో నిర్మించతలపెట్టిన నూతన ఏటిసికి ఆయన ఇవాళ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ సర్కార వ్యవస్థను నాశనం చేసిందని, ఇచ్చిన హామీలను కేసీఆర్ మర్చి పోయారని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్న మంత్రి యువతకు నాణ్యమైన విద్యతోపాటు ఆధునిక నైపుణ్యం, శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.3,622 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఇందిరమ్మ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ఇప్పుడు మళ్లీ కొనసాగిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరి కీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.యంగ్ ఇండియా స్కూల్స్ పేదలకు వరంగా మారాయని, ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి గుర్తు చేశారు. రాసున్న రోజుల్లో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు. విడుదల అవుతాయని యువతకు భరోసా ఇచ్చారు. ఇకపోతే త్వరలో మరిన్నీ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లు ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంత యువతకు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరులో ఐటీఐకు మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతంలో ఐటీఐ ఏర్పాటు కోసం భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి కల్పించడం కోసం ఏటీసీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు కట్టిస్తోందని.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే మందుల సామేల్ రూ.3622 కోట్ల నిధులు తెచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాడని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల కోసం ఒక్క పైసా కూడా ఖర్చుచేయకుండా వ్యవస్థని నాశనం చేశారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అక్రమ ఆస్తుల కోసమే కేసీఆర్ కుటుంబ సభ్యులు కొట్లాడుకుంటున్నారని అన్నారు.


# ఆగని యూరియా కష్టాలు

## చల్లటి చలిలో క్యూలైన్లు

**వరంగల్, ప్రజాభూమి ప్రతినిధి :**

యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకార సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.



## కొత్త ఏడాది మీకందరికీ మంచి జరగాలి

సాధారణంగా ప్రతి నెల 1వ తేదీన పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, నూతన సంవత్సర శుభ సందరరేగా డిసెంబర్ 31వ తేదీనే ఇళ్ల వద్ద పింఛన్లు పంపిణీ చేసే ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛన్ల పంపిణీ తమ ప్రభుత్వానికి ఎంతో సంతృప్తినిచ్చే సంక్షేమ కార్యక్రమమని చంద్రబాబు నాయుడు గారు అన్నారు. మరొకసారి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ట్వీట్ చేశారు.



## ఫాదర్ అరెస్ట్ రాజ్యాంగ స్వేచ్ఛను హరించడమే

అయితే ఫాదర్ బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతున్నారంటూ భజరంగ్ దళ్ కార్యకర్త ఫిర్యాదుతో నాగపూర్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఆయనభార్య, పదిమంది సన్నిహితులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనను చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) బిషప్ సాబు మల్లై కొషు ఖండించారు. ఇది రాజ్యాంగ స్వేఛకు విఘాతమని అన్నారు. సుధీర్ మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో గత 12 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని చెప్పారు. పిల్లలకు విద్యను అందించడం, స్థానిక సంఘాలకు మద్దతునిస్తారని అన్నారు. పలు గ్రామాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నారని అన్నారు. క్రిస్మస్‌లో భాగంగా చిన్న కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలవరం ప్రాజెక్టులో 18నెలల్లో 13 శాతం పనులు పూర్తి చేశాం

నాడు కేంద్రం రియంబర్స్ చేసిన 3,000 కోట్ల నిధులను మళ్లించేసి, పోలవరాన్ని ముంచేసిన ఘనుడు జగన్ అని హేళన చేశారు. జగన్ విధ్వంసం చేసిన డయాఫ్రమ్ వాల్ స్థానే నిర్మిస్తున్న కొత్త డయాఫ్రం వాల్ 1032 మీటర్లు, అంటే 83% నేటికీ పూర్తి చేయగలిగామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరంలోనే నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి 2026 లో అనకాపల్లి వరకు నీరు ఇవ్వబోతున్నట్లు నిమ్మల చెప్పారు. అలాగే రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతిని ఆయన వివరించారు. 2026 సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో తమ శాఖ పనిచేస్తుందన్నారు. జనవరి మొదటి వారంలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని ఆయన చెప్పారు. రూ456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులు చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. అలాగే రాయలసీమలోని హంద్రీనీవా, ఉత్తరాంధ్రలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు నిరీ?త కాల అవధిని నిర?యించుకుని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి పాల్గొన్నారు.



# సవాళ్లను అధిగమిస్తూ సరికొత్త పయనం

**కొత్త ఆశలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగులు**

**అందరి సహకారంతో 2026లోనూ జిల్లాను అగ్రగామిగా నిలుపుతాం**

**18.5 శాతం వార్షిక వృద్ధికి సమష్టిగా కృషిచేస్తున్నాం**

**అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి దార్శనిక ప్రణాళికలు**

**జీడీడీపీ, తలసరి ఆదాయ లక్ష్యాలను చేరుకుంటున్నాం**

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా కార్యాచరణ**

**ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నియోజకవర్గాల అభివృద్ధి**

**నిర్మాణాత్మక సద్విమర్శలకు ఎప్పుడూ ఆహ్వానం**

**సీఎం దిశానిర్దేశంతో ఆధునిక సాంకేతిక, రియల్ టైమ్ గవర్నెన్స్‌తో అనుసంధానం**

**ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఏడాది కాలంలో మీడియాతో సహా వివిధ భాగస్వామ్య పక్షాలు, అధికారులు, గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో సమష్టి కృషితో ఎన్నో విజయాలు సాధించామని.. జిల్లా అభివృద్ధి దిశగా కొత్త ఆశలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగులు వేస్తున్నా మని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. గతంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమగ్రాభివృద్ధికి దారితీసే ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందరి సహకారంతో 2026లోనూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తామన్నారు. బుధ వారం విజయవాడ గురునానక్ కాలనీ రోడ్డు శుభలగ్న వేదిక ఫంక్షన్ హాల్‌లో మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లోనూ 18.5 శాతం వార్షిక వృద్ధి లక్ష్యంగా పటిష్ట ప్రణాళికలు అమలుచేస్తున్నామన్నారు. వివిధ శాఖలకు సంబంధించి 315 కీలక ప్రగతి సూచిక (కేపీఐ)ల్లో 83 స్కోరుతో రాష్ట్రంలోనే నెం.1గా జిల్లా నిలిచిందని.. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తూ ప్రతి సూచికలోనూ ముందంజలో నిలిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. 2023-24లో తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర లక్ష్యం రూ. 4,17,412 అని, లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి దిశగా పయనిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**ప్రతి నియోజకవర్గానికి దార్శనిక ప్రణాళికలు:**
గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రతి నియోజకవర్గ అభివృద్ధిపై దార్శనిక ప్రణాళికల (Vision Plans)తో ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని.. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎ.కొండూరుకు అదనపు డయాలసిస్ కేంద్రం రావడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామి కవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పనకు, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే మూడు నియోజక వర్గాల్లో పనులు ప్రారంభమ య్యాయన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశామని.. రెండు ప్రపంచ రికార్డులు కూడా సొంతం చేసుకున్నామన్నారు. రికార్డు స్థాయిలో భక్తులతో పాటు కృష్ణమ్మకు భారీగా వరద ప్రవాహం వచ్చినా ఎక్కడా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.

**లోటుపాట్లను సరిదిద్దుకుంటూ..:**
నిర్మాణా త్మక సద్విమర్శలను స్వీకరించి లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఒక్క పారిశ్రామిక రంగంలోనే కాకుండా అన్నింటా ఈజ్ ఆఫ్ డూయింగ్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్‌కు ప్రాధాన్యమిస్తూ సత్వర ప్రగతికి టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ, పారిశ్రామికరంగాలతో పోల్చితే జిల్లాలో సేవారంగం అధిక శాతం వాటా (దాదాపు 67 శాతం) కలిగి ఉందని.. ఈ రంగంలో మరింత అభివృద్ధికి ఆస్కారముందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రా ట్యాక్సీ యాప్‌తో పాటు ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చా మన్నారు.

ముఖ్యమంత్రి దార్శని కతకు అనుగుణంగా ఆధునిక సాంకేతికత, డేటా లేక్ సహాయంతో ముందుకెళ్తున్నామన్నారు. మొంథా తుపాను సమయంలో డేటా అనలిటిక్స్ సహాయంతో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలిచ్చాయన్నారు. పరిపాలనలోనూ రియల్‌టైమ్ గవర్నెన్స్, డేటా బ్యాంకు సహకారంతో ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ అంటే కేవలం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కేంద్రం మాత్రమే కాదని.. అమరావతి ప్రాంతానికి గేట్ వే అని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, మీడియా సహకారంతో ముందుకెళ్తామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వినయ్ సేవలకు సత్కారం

## న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సాయి వినయ్ కుమార్ కొండపల్లి ఉరుసు మహోత్సవంలో ఘన సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
హజరత్ సయ్యద్ షా బుఖారి రహిమతుల్లా అలైహి 429వ కొండపల్లి ఉరుసు మహోత్సవములకు న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ వారి సంస్థ సభ్యులను ప్రత్యేకించి ఆహ్వానించి ఎంతమంది లక్షల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ మరియు వంద మంది విద్యార్థులకు పైగా ఉచిత విద్య అందిస్తూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ ఎంతోమంది నిరుపేదల మహిళలకు వృద్ధులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు సాంప్రదాయాలు ఐకమత్యంపై, దురాలవాట్లు పై ప్రత్యేక అవగాహన అందిస్తూ పేద విద్యార్థుల కోసం సంస్థ కార్యాలయం నందు ఉచిత గ్రంథాలయం కూడా ఏర్పాటు చేసినారు. కులమతాలకతీతంగా సేవా అందిస్తున్న సంస్థకు సంస్థను నడిపిస్తున్న హోంగార్డ్ సాయి వినయ్ కుమార్ తను చేస్తున్న వృత్తిపట్ల తన దేశం కోసం ఒక బాధ్యతగా తీసుకొని ఇటు ఉద్యోగాన్ని అటు సేవా కార్యక్రమాల్ని అందరికీ ఆదర్శంగా అందిస్తున్నారు . కావున ఉత్సవ మహోత్సవంలో చిరు సత్కారం అందించి ఆల్తాఫ్ బాబా మరియు ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులు ముక్తార్ ఆలీ, ప్రత్యేకంగా వారిని వారి సంస్థ సభ్యులను ఆశీర్వదించడం జరిగింది ఇటువంటి స్వచ్ఛంద సంస్థకు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి విద్యార్థి విద్యార్థులను పేద విద్యార్థులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను పై చూపిస్తున్న సేవల్లో ప్రతి ఒక్కరూ భాగం అవ్వాలని ఆహ్వానిది సంస్థకు ఆర్థికంగా బలోపేతం చేస్తే ఎంతోమంది విద్యార్థులు తన భవిష్యత్తులోకి సంస్థ ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసలతో కొనిఆడారు. సంస్థ సభ్యులు చిన్న సతీష్ వంశి బుజ్జి శివ గౌతమ్ దయ జై బాబు తదితరులు ఉరుసు పాల్గొని దర్శన అందుకున్నారు. అనంతరం ఉరుసు కమిటీ పెద్దలు మరియు సంస్థ సభ్యులు అందరూ కలిసి ప్రతి ఒక్కరికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచారు.



# ఆయుష్.. మన వారసత్వ ఆరోగ్య సంపద

**- ఆరోగ్య ఆంధ్ర సాకారానికి కలిసికట్టుగా అడుగులేయాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రాచీన వైద్య విధానం మన దేశ వారసత్వ సంపద అని.. ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ, హోమియోపతి (ఆయుష్)పై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించి, ప్రభుత్వాల చొరవ, ఏర్పాట్లను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారు లకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌కు వివిధ పనులపై వచ్చే సందర్శకులకు వైద్యాధికారులు ఆయుష్ విశిష్టతపై అవగాహన కల్పించారు. కొందరిని పరీక్షించి, ఔషధాలు అందించారు. కలెక్టర్ లక్ష్మీశ ఇగ్నైట్ సెల్‌ను సందర్శించి ఆయుష్ వైద్యులకు వివిధ సూచనలు చేశారు. జిల్లాలో ఏడు ఆయుష్మాన్ మందిర్‌లు, ఆరు ఆయుష్ డిస్పెన్సరీలు ఉన్నాయని.. అదేవిధంగా విజయవాడలో డా. ఆచంట లక్ష్మీపతి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, డా. నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఉన్నాయని, వీటిద్వారా మెరుగైన సేవలు అందించేలా అధికారులు కృషిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ @ 2047ను ఆవిష్కరించడం జరిగిందని.. ఆరోగ్య ఆంధ్ర సాధనలో ఆయుష్ విభాగం కూడా కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్న ప్రియదర్శిని, డా. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామ గంగాధర్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె
పెయింటర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బి.రామ గంగాధర్ (చిన్నా) పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఆయన స్నేహితులు, అభిమానులు స్థానిక పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పసుపులేటి బాబు ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కట్ చేసి, ఒకరినొకరు స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఆయన స్నేహితులు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెపి.ప్రసాద్, బి.రామకృష్ణ, నాగరాజు, రెడ్డి కిషోర్, సుదర్శన్, నరేష్, మల్లి తదితరులు పాల్గొన్నారు.



# సంగా పుల్లయ్య 9వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలో నివాసం ఉన్నటువంటి సంగా రఘునాథ్, పవన్ కుమార్ ల తండ్రిగారైన సంగా పుల్లయ్య తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా బుధవారం వేంపల్లిలోని పాత గండి రోడ్డు నందు గల మదర్ తెరి స్సా అనాధ వృద్ధాశ్రమ నందు అన్నదాన కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుల్లయ్య సతీమణి సావిత్రి, కోడళ్ళు హేమలత, లక్ష్మీ ప్రసన్న, మనవళ్ళు తనుష్, అఖీరా, దేవన్ష్ నందన్, మనవరాలు తన్విని తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలపై వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి : బిజెపి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొత్తగా 10 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పి పి పి (ప్రబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో) విధానంతో చేపడతుండి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారంతో మెడికల్ కాలేజిలను ప్రైవేట్ పరం చేస్తున్నారని చెప్పడాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగళ శశిభూషణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవీన్ లు ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వంలో అనేక కార్యక్రమాలు పి పి పి విధానంలో చేస్తూ ఉంటే జగన్ మోహన్ రెడ్డికి కనపడలేదా అని ప్రశ్నించారు. జాతీయ రహదారులు,పోర్టులు, విమానాశ్రయాలు ఇలా అన్ని పి పి పి విధానంలో నిర్మించడం వైఎస్ఆర్సిపి నాయకులకు కనపడలే దా అని అన్నారు.



మీ పార్టీ కార్యకర్తలకు పని లేక పసలేని పనికిమాలిన పనిచేస్తూ పి పి పి విధానా న్ని విమర్శించడం సిగ్గుమాలిన చర్య అని తెలిపా రు. అలాగే, ఈరోజు పి పి పి చేపట్టే పనులకు కేంద్రం బైబులిటీ గ్యాప్ ఫండ్ ద్వారా 40% నిర్మా ణానికి 25% నిర్వహణకు ఇస్తామని స్వయానా కేంద్ర ఆరోగ్య శాఖ మాత్యులు జేపీ నడ్డా ప్రకటించారు అన్నారు. పోయిన వారంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా రాష్ట్రంలో నిధుల లేమి ఉన్నప్పుడు పిపిపి విధానం అమలు చేయటమే అత్యుత్తమం అని చెప్పిన విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి దుష్ప్రచారాన్ని ఆపాలని వైసిపి నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కిసాన్ మోర్చా పగడాల శేఖర్ , ఉపేంద్ర రెడ్డి, అనిల్ కుమార్ , వెంకట తరుణ్ పాల్గొన్నారు.

# ఎస్టీయు డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఎస్టీయు రూపొందించిన 2026 సంవత్సరపు డైరీ మరియు క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వై.రఘునాథరెడ్డి,ఎంఇవోలు ఎ.కొండిశెట్టి,ఎస్.మహమ్మద్ షఫీ, జి.రాజశేఖరరెడ్డిలు పేర్కొన్నారు.బుధవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్టీయు డైరీ మరియు క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ అన్ని రకాల జీవోలు,ఉపాధ్యాయ సంబంధ సమాచారంతో కూడిన ఎస్టీయు డైరీ ఉపాధ్యాయ లోకానికి బాగా ఉపయోగపడుతుందని అన్నారు. డైరీలో పొందుపరిచిన అనుబంధ సమాచారం ఉపాధ్యాయులకే కాకుండా మిగిలిన ఉద్యోగులకు కూడా ఉపయోగపడే విధంగా ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగం మరియు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎస్టీయు విశేష కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా ఎస్టీయు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. సమస్యల పట్ల,జీవోల పట్ల పూర్తి అవగాహన కలిగిన నాయకులు ఎస్టీయులో ఉన్నారన్నారు. ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సకాలంలో పిఆర్సి,ఐఆర్,డిఏలు అమలు చేయడంలోనూ,11వ పిఆర్సి మరియు డిఏ బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లులు చెల్లించడంలోనూ, బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంలోనూ ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తుందన్నారు.ఇదే వైఖరి కొనసాగితే ఉద్యోగ, ఉపాధ్యాయులు మరో భారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదు అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్లు వి.చంద్రశేఖర్, ఓ.చంద్రహాసరెడ్డి,కె.పుల్లయ్య,హెచ్ఎమ్ డి.పోలిరెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.శేఖర్ బాబు,సి.వెంకటరెడ్డి,ఆర్.గురయ్య, బి.బాలరాజు,కె.వెంకటసుబ్బయ్య,జి.శ్రీనివాసులు,ఎన్.శివారెడ్డి,రీజనల్ కో-కన్వీనర్ ఆర్.రమణ, ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు, మండల శాఖల ప్రధానబాధ్యులు సత్యనారాయణ,నారాయణ,ప్రదీప్,శ్రీనివాసులు,నాగ సుబ్బారెడ్డి, జయరామిరెడ్డి,అబ్దుల్ హుస్సేన్,గురుప్రసాద్,పీర్ భాషా, శ్రీనివాసులు,బాలచెన్నయ్య,జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పింఛను.. సరికొత్తగా చేతికందెను..

**- నూతన ఏడాది ప్రారంభం నాటికే పేదల చేతిలో పింఛను మొత్తం**

**- పేదల సేవలో మరో ముందడుగుతో ఎన్టీఆర్ భరోసా**

**- పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో సజావుగా పెన్షన్ల పంపిణీ**

**- పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
పేదలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతోపాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని.. పేదల సేవలో మరో ముందడుగుతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తం నూతన ఏడాది ప్రారంభం నాటికే లబ్ధిదారుల చేతికందిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలో లెనిన్ సెంటర్ ప్రాంతంలో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందుతుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. సామాజిక భద్రత పెన్షన్ మొత్తం చేతికి అందుకున్న వేళ ఓ అమ్మ ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రభుత్వ సహాయం తనకు కొండంత ధైర్యం ఇస్తోందనే భావన ఆమె చిరునవ్వులో కనిపించింది. ఆ పింఛను మొత్తమే తన గౌరవప్రద జీవనానికి పెద్ద అండనే భరోసా కనిపించింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడు తూ నూతన సంవత్సరం ప్రారంభం నాటికే లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం అందించాలనే ఉద్దేశంతో డిసెంబర్ 31నే పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేసి కార్యక్ర మాన్ని విజయవంతం చేయడం జరిగింద న్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద కొత్త వాటితో కలుపుకొని 2,28,592 పెన్షన్లకు దాదాపు రూ. 98.95 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేశారన్నారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం ఒంటిమిట్ట రాజంపేట ప్రాంతాలను కడపలో విలీనముకు కృతజ్ఞతల వెల్లువ

## టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి



ప్రజాభూమి, కడప సిటీ :
బుధవారం సిద్ధవటం, ఒంటిమిట్ట,రాజంపేట ఎరియాలను కడప జిల్లాలో నూత నముగా కలపటానికి కృషిచేసిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డికి,ఎమ్మెల్యే మాధవి రె డ్డిలకు వారి క్యాంపు కార్యాల యంలో ఆ ప్రాంత ప్రజలు కలసిఘనముగాసత్కరించారు.అనంతరం శ్రీనివాసరెడ్డి,ఆ ప్రాం త ప్రజలు,నాయకులుతో కల సి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జిల్లా కలెక్టర్ గారిని కూడా కల సి,శాలువాతో సత్కరించి ప్ర త్యేక కృతజ్ఞతలు తెలియజేశా రు.

## ఆయా కుటుంబానికి కమీషనర్ సహాయం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల ఎస్ కె పి మున్సిపల్ ప్రైవరీ స్కూల్ లో గత 20 సంవత్సరాలుగా ఆయాగా పనిచేస్తున్న కొల్లు రమణి గుండెపోటుతో మరణించింది. ఈమే నిరుపేద కుటుంబం అన్న విషయం తెలుసుకున్న పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ పార్థసారథి ఆమె మట్టి ఖర్చులు నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.6 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆమె మృతికి సంతాపం తెలిపియన్నారు. స్కూల్ హెచ్ ఎం కేఎస్ సత్యవతి. ఏ. మాలతి ఆయాల యూనియన్ ప్రెసిడెంట్ అంజలి, మంగతాయారు, ఎస్ టి యూ అధ్యక్షులు భవానీ ప్రసాద్ రాయపూడి సంతాపం తెలిపారు.

## వాకర్స్ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

వాకర్స్ క్లబ్ పాలకొల్లు ఆధ్వర్యంలో పాలకొల్లు కొత్త కుళాయి చెరువు వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు మాట్లాడుతూ కొత్త ఆలోచనలతో పురోగమించడానికి ఈ నూతన సంవత్సరాన్ని ఒక అవకాశంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న రేడియాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ పరుగు మరియు నడక వ్యాయామాల వల్ల శరీరంలో ఎండార్ఫిన్ వంటి హ్యాపీ హార్మోన్లు విడుదలై ఆరోగ్యంగా జీవించగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అందరకూ పంచారు. మారథాన్ పరుగులో రాణిస్తున్న ముగ్గురిని క్లబ్ తరపున సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, పూర్వ గవర్నర్లు ఆకి రామకృష్ణ, జి.విసుబ్బారావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు,ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు, ధనాని శ్రీరామమూర్తి, జవ్వాజి కల్యాణ్, నంబూరి గంగా పవన్ మరియు పెద్ద ఎత్తున వాకర్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అందరికీ మితాయిలు మరియు అల్పాహారం పంపిణీ చేశారు.

## రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ మరియు రాష్ట్ర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, పాత్రికేయులకు మంగళవారం ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని మరియు రాష్ట్ర ప్రజలకు 2026 సంవత్సరంలో అంతా మంచిజరగాలని, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, విద్యా, పారిశ్రామిక పరంగా కూడా మంచి అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

## వైఎస్ఆర్సిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ ఇన్చార్జిలు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

నియోజకవర్గ ప్రజలకు మరియు నాయకులకు, మీడియా ప్రతినిధులకు, అధికారులకు ముందుగా 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన వైయస్సార్సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్చ్ తెల్లం బాలరాజు నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ మల్లేలా చంటి నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరం మీ జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, శాంతి మరియు అభివృద్ధిని తీసుకురావాలని, మన నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతూ, యువతకు మంచి అవకాశాలు, రైతులకు భరోసా, ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు కలగాలని ఆశిస్తున్నానని అన్నారు.గత సంవత్సరం మనకు ఎన్నో అనుభవాలు నేర్పిందని, ఇప్పుడు వచ్చిన ఈ కొత్త సంవత్సరం ం మనందరికీ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త విజయాలను తీసుకురావాలి ఆకాంక్షించారు.గతాన్ని ఒక పాఠంగా మార్చుకొని, వర్తమానాన్ని శక్తిగా మలచుకొని, భవిష్యత్తును ఆశలతో, అభివృద్ధి పథంలో నిర్మించుకునే కొత్త సంవత్సరం మనందరి జీవితాల్లో కొత్త మలుపులు తిరగలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలను పుష్కలంగా, పారదర్శకంగా చేరవేసేందుకు పటిష్ట వంతమైన బృహత్తర ప్రణాళికలతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగంగానే సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నామని, పెన్షన్‌దారులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి ఆనందాల్లో భాగస్వాములమవుతున్నామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక 9వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా



పాల్గొన్నారు. తొలుత వారికి అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం డివిజన్‌లోని పెన్షన్‌దారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళిన ఎమ్మెల్యే బడేటి చంటి పెన్షన్ సొమ్ములను వారికి అందించి, భరోసా కల్పించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పేదల సంతోషాల్లో భాగస్వామి అయ్యేవిధంగా కూటమి ప్రభుత్వ పాలన అత్యంత సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. ప్రజల ఆనందాల్లో తోడుగా నిలవడంతో పాటూ, వారి సంతోషాల్లో పాలుపంచుకునే లక్ష్యంతోనే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్నా తానే స్వయంగా తెలుసుకునేందుకు ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నానన్న ఎమ్మెల్యే చంటి దానిలో భాగంగానే ప్రతినెలా పెన్షన్ల పంపిణీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. ఇదేసమయంలో జనవరి 1వ తేదీ సెలవురోజు కావడంతో ముందస్తుగా, న్యూ ఇయర్ కానుకగా డిసెంబర్ 31నే పెన్షన్లను అందించామన్న ఆయన,,, పేదల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వమెప్పుడూ అగ్రతాంబూలం వేస్తుందని స్పష్టం చేశారు.

ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి పాలన అత్యంత సమర్థవంతంగా, జనరంజకంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, జిల్లా అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్ మహేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని పోలవరం నియోజకవర్గ ప్రజలకు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మంచి జరగాలని కోరుకుంటూ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు మాట్లాడుతూ,2026 సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అనేక సంస్కరణాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యంగా పేదలు, రైతులు,



మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.పోలవరం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యా–వైద్య రంగాల బలోపేతం దిశగా ఇప్పటికే పలు కీలక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రజల సహకారంతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.అలాగే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు.ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన రాజకీయ జీవన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. నూతన సంవత్సరం 2026 పోలవరం నియోజకవర్గానికి అభివృద్ధి, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒక రోజు ముందే సామాజిక పెన్షన్ల పంపిణీ

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేసిందని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు.రేపు గురువారం నూతన సంవత్సరం సందర్భంగా లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఒక రోజు ముందుగానే సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నిర్వహించారు.జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన సంవత్సరాన్ని ఆనందంగా



స్వాగతించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ ముందస్తు నిర్ణయంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, విధవులు వంటి అర్హులైన లబ్ధిదారులకు సమయానికి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమం కొరకు ఎల్లవేళల సంఘం పాటుపడుతుంది

### ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసరావు.

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ యూనిట్ ఎన్నికలు సందర్భంగా పాలకొల్లు యూనిట్ ఎన్నికలను పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఎన్నికలకు తణుకు యూనిట్ కార్యదర్శి జిన్నూరు శ్రీనివాస్. వై వి ఎస్ బి రాయుడు.అబ్జర్వర్ గా జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి. వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నామినేషన్ స్వీకరించి వచ్చిన వాటిని పరిశీలించి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. గుడాల హరిబాబు. అధ్యక్షులుగా. గుబ్బల ప్రసాదు కార్యదర్శిగా. కే బి కే రమేష్ రెడ్డి సహ అధ్యక్షులుగా. ఆర్ రమ కిరణ్మయి కోశాధికారిగా మరియు 15 మంది సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే మహిళా విభాగం కమిటీని కూడా ఏర్పాటు చేసి వారి చేత కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా సంఘం పాటుపడుతుందని దీనికి ఉద్యోగులు సహకారం ఎంతైనా అవసరమని ప్రతి ఉద్యోగి



సభ్యునిగా చేరి వారి యొక్క సమస్యలను దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే దిశగా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర జేఏసీ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఆర్ఎస్ హరినాథ్ మాట్లాడుతూ 75 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏపీ ఎన్జీ జిఓ అసోసియేషన్ ఉద్యోగులకు అనేక జీవులను తీసుకువచ్చి అనేక ప్రయోజనాలను కల్పించిందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అందుకు సంఘ ప్రతిష్టకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకొనుటకు ప్రభుత్వంతో చర్చించుటకు సంఘ ప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా హడా కమిటీ చైర్మన్ యు వి పాండురంగారావు మాట్లాడుతూ ప్రతి యూనిట్ లోను నూతన కమిటీలో యువతకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని ఉద్యోగుల ప్రయోజనాల కోసం పాటుపడే ప్రతి ఒక్కరికి సంఘం గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లా కార్యదర్శి పేపకాయలవెంకట కృష్ణ జిల్లా హడాక్ కమిటీ అధ్యక్షులు యు వి పాండురంగారావు. డాక్టర్ జయ దుర్గా దేవి. డాక్టర్ సుప్రజ. డాక్టర్ నవ్య జీవన్.డాక్టర్ చంద్రశేఖర్.డాక్టర్ మనిత్యాగి. ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి. జిల్లా కమిటీ కన్వీనర్ పోతన సుకుమార్. తణుకు యూనిట్ అధ్యక్షులు నరసరాజు.కార్యదర్శి కె వి సత్యనారాయణ. వేగేశ్న మురళీకృష్ణరాజు. ఎంఆర్కే రాజు.వరప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.


## నూతన గూడెం గ్రామంలో పెన్షన్ అందజేసిన... ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

పోలవరం మండలం పాత నూతన గూడెం గ్రామంలో సామాజిక భద్రతా పింఛన్లు ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి చేతుల మీదుగా బుధవారం ఆమె లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని ఆమె పేర్కొన్నారు.

## రాజ గోపాలుని అలంకరణలో లక్ష్మి నారాయణ స్వామి



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహోత్సవముల లో భాగంగా పదహారవ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని రాజ గోపాలునిగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు.శ్రీమాన్ రంగనాధ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ కార్య నిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ గారు మరియు ట్రస్ట్ బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు వరదా శేష కుమార్ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజేటి రాంబాబు, మద్దుల లక్ష్మి ఏర్పాట్లు చేశారు.

## సంక్షేమ పథకం పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి.

ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నల్లూరి కృష్ణమోహన్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో ఆయన పాల్గొని వృద్ధులకు, వితంతులకు బుధవారం పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఏ ప్రభుత్వం అందించినటువంటి సంక్షేమ పథకాలను రాష్ట్రంలో కూటం ప్రభుత్వం అందించడం అభినందనీయం అన్నారు.

## సి హెచ్ సి పారిశుద్ధ్య కార్మికుల కార్మికుల పోరాటానికి ఏఐటియుసి మద్దతు.

ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

పెండింగ్ లో ఉన్న సి హెచ్ సి పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా నాయకుడు కారం దారయ్య డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా తమ వేతనాలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేస్తూ, స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దారయ్య బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందరరేగా దారయ్య మాట్లాడుతూ రాత్రింబవళ్లు ఆసుపత్రిలో అన్ని రకాల పారిశుద్ధ్య సేవలందిస్తూ గత 3 నెలలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న కార్మికులను ప్రభుత్వ ఆదుకోవాలని అన్నారు. చాలీచాలని జీతాలతో,పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ, కష్టపడుతున్న కార్మికులకు జీతాలు చెల్లించకుండా కాంట్రాక్టర్లు కాలయాపన చేస్తున్నారని తెలిపారు. గత 20 నెలలుగా పిఎఫ్, మూడు నెలలుగా జీతాలు విడుదల చేయకుండా వారిని ఇబ్బందులకు గురి




చేస్తున్నారని మండిపడ్డారు. నేటితో పాత కాంట్రాక్టర్లు తొలగిపోయి, కొత్త కాంట్రాక్టర్లు వస్తున్నారన్నారు. కార్మికులకు రావాల్సిన జీతాలు ఎవరు ఇస్తారో తెలియక కార్మికులు ఆందోళన చెందుతున్నారని, దానిపై స్పష్టత ఇవ్వాలని ఆయన అన్నారు. వారికి రావలసిన వేతనాలు వెంటనే మంజూరు చేసి పారిశుద్ధ్య కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకురాలు మర్రి సత్యవతి, జె కృష్ణ?, ఎం సుందరమ్మ, ఎం సుజాత, కె లక్ష్మీ, యస్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- మంత్రి కందుల దుర్గేష్
- కొత్త ఆశలు, కొత్త ఆశయాలు,కొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న అందరికీ సత్ఫలితాలు కలగాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, సరికొత్త ఆశయాలతో 2026 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని తెలిపారు. ప్రజా క్షేమమే ధ్యేయంగా ఈ ఏడాది మరిన్ని మంచి పనులు చేసేందుకు ప్రజలందరి దీవెనలు ఉండాలని ఆశిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో నిడదవోలు సమగ్రాభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా ఏపీ పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కి పర్యాటకుల గమ్యస్థానంగా మారుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కళలు, సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని వాటికి పునరుజ్జీవం వస్తుందని తెలిపారు. సినిమాటోగ్రఫీలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికామని, సామాన్యులకు సినిమాను చేరువ చేసేందుకు, రాష్ట్రంలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో, కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ఈ ఏడాది మరిన్ని



సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసేందుకు ప్రజలందరి దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ప్రతి పేదవాడి ఇంటా సుఖసంతోషాల వెలుగులు నిండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో తులతూగాలని మనసారా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొత్త ఆశలు, కొత్త ఆశయాలు,కొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న అందరికీ సత్ఫలితాలు కలగాలని మంత్రి కందుల దుర్గేష్ భగవంతున్ని వేడుకున్నారు. ఈ శుభ సందర్భంలో రాష్ట్ర ప్రజలకు, నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు, తోటి ప్రజా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన వీరమహిళలు, జనసైనికులకు అందరికీ మంత్రి దుర్గేష్ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనోత్సాహంతో ఉన్నతమైన ఆశయాలతో నూతనత్వాన్ని, అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

# ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వే లక్ష్యం

- 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- ఇంటింటికీ వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన మంత్రి దుర్గేష్
- కొత్త ఏడాది కానుకగా ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, సంక్షోభంలోనూ సంక్షేమమే ధ్యేయం
- ఇది ప్రజా ప్రభుత్వ విజయమని మంత్రి దుర్గేష్ వెల్లడి
- మంత్రి దుర్గేష్ ఆత్మీయ పలకరింపుతో హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్లు అందించి అండగా నిలుస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం అన్నవరప్పాడు, ఉండ్రాజవరం మండలం వడ్లూరు, నిడదవోలు రూరల్ మండలం రావిమెట్ల గ్రామాల్లో మంత్రి దుర్గేష్ "ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల" పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను పేరుపేరునా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి స్వయంగా ఇంటికి వచ్చి పెన్షన్ అందించడంతో వృద్ధులు, దివ్యాంగులు భావోద్వేగానికి లోనై మంత్రి దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దేశంలో పెన్షన్ల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీ మొత్తంలో ఖర్చు చేస్తుందని, ప్రజల ప్రయోజనాల విషయంలో కూటమి ప్రభుత్వము చేపడుతున్న కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ఒకరోజు ముందుగానే (డిసెంబర్ 31న) రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ చేపట్టామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి, ఎటువంటి అవినీతికి తావులేకుండా నేరుగా ఇంటివద్దకే అందిస్తున్నామన్నారు.గత ప్రభుత్వం పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన మొత్తాన్ని అమలు చేస్తూ పారదర్శకతకు పెద్దపీట వేసిందన్నారు. దేశంలోనే పెన్షన్ల కోసం భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు."అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు పెన్షన్లు అందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రజల దీవెనలే కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్ష అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవ ప్రదమైన జీవనం కల్పించడమే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల లక్ష్యమన్నారు.అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి దీవెనలని, పెన్షన్లు అందుకున్న ఒంటరి మహిళలు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే తమకు ఆశీస్సులని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందుకున్న లక్షలాదిమంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి వెలకట్టలేని బహుమానం అని ఈ సందరరేగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.మంత్రి కందుల దుర్గేష్ ఆత్మీయ పలకరింపుతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందించే పెన్షన్ తమకు ఎంతగానో తోడ్పాటును అందిస్తోందని లబ్ధిదారులు సంతోషించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు, కూటమి నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ చోరీ కేసులు ఛేదించిన పోలీసులు

**21.05 లక్షల నగదు 210 గ్రాముల బంగారం స్వాధీనం**

**కాకినాడ డి ఎస్ పి మనీష్ దేవరాజ్ పటేల్ వెల్లడి**



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ



కాకినాడ జిల్లాలోని కరప పోలీస్ స్టేషన్లో ఇటీవల చోటు చేసుకున్న భారీ చోరీ కేసును పోలీసు లు ఛేదించారు. 24 గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి 21.05 లక్షల నగదు 210 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి వివ రాలను కాకినాడలోని డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ బుధవారం కార్యాలయంలో విలేకరులకు వివరించారు. కాకినాడ పర్లోపేటకు చెందిన సుంకర తేజ (22) వృత్తి మేస్త్రీగా పని చేస్తూ వివిధ ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నగర పరిధిలోని కాకినాడ టౌన్ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులకు సంబంధించి 13 కేసుల్లో ఇతడే నిందితుడని నిర్ధారించారు. ముద్దాయి తేజ పర్లోపేటలో ఉన్నాడని రూరల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్య కృష్ణకు సమాచార రావడంతో కరప పోలీసులు అతన్ని పట్టుకున్నట్లు కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. ముద్దాయి తేజను కోర్టులో హాజరుపరిచారు. ఇప్పటివరకు 13 చోరీలకు పాల్పడినట్లు డీఎస్పీ గుర్తించారు. ముద్దాయిని పట్టుకోవడం పట్టుకొని చోరీ సొత్తు రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన రూరల్ సీఐ డిఎస్ చైతన్యకృష్ణ కరప ఎస్సై టి సునీత హెచ్సీలు జి నర్సింగరావు సిహెచ్వివి నారాయణరెడ్డి పిసీ జీకే సురేష్ కుమార్ తదితరు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## సీనియర్ జర్నలిస్ట్ టి కే లక్ష్మణరావుకు ప్రత్తిపాడు ప్రెస్ క్లబ్ ఘన నివాళి.



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు టి కే లక్ష్మణరావు సంతాప సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ తొలుత లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి సంతాప సభను ప్రారంభించారు. ఎంపీడీవో ఎం వి ఆర్ కుమార్ బాబు డిప్యూటీ ఎంపీడీవోలు కాశీ విశ్వనాథ్ ఉషారాణి సీనియర్ జర్నలిస్టులు కొత్తూరు బాబురావు చిలకమర్తి సాయిప్రసాద్ అఖిలపక్షం నాయకులు సింగిలి దేవి సత్తిరాజు ధర్నాలకోట శ్రీను మదినే దొరబాబు బెహరా దొరబాబు రొంగల ఈశ్వరరావు లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. జర్నలిజం రంగంలో అంచలంచలుగా ఎదిగి ఎడిటోరియల్ బోర్డు స్థాయికి చేరి జర్నలిస్టులకు ఎనలేని సేవలు అందించిన లక్ష్మణరావు విశిష్టతను వారు గుర్తు చేశారు. అలాగే ప్రత్తిపాడు పరిసర గ్రామాల్లో లక్ష్మణ్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారని యువజన సంఘాన్ని స్థాపించి సేవ చేశారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి ప్రగడ రామకృష్ణ ప్రెస్ క్లబ్ సభ్యులు గుబ్బల శివ శంకర్ గల్లా కృష్ణ మోహన్ భూతుకూరి బాలకృష్ణ ప్రత్తిపాడు కార్యదర్శి జ్యోతుల పద్మరాజు తోపాటు మండల కార్యదర్శులు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

## మోడరన్ డిగ్రీ కాలేజీలో స్ఫూర్తిదాయకంగా కాన్సర్ అవగాహనా సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో లయన్ జి.వి. రావు డిగ్రీ కాలేజీలో బుధవారం సర్వైవల్, బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు, ప్రభావంపై శారదా కృష్ణ హాస్పిటల్ గైనకాలజిస్ట్, ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రీతి ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి మాట్లాడు తూ క్యాన్సర్ ను తొలిదశలో గుర్తించడం ద్వారా తేలికగా నయం చేయవచ్చని పేర్కొన్నా రు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ విధిగా క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలు చేయించుకో వాల్సిన అవసరం ఉందన్నారు. సరైన సమ యంలో వ్యాధిని గుర్తిస్తే క్యాన్సర్ మహమ్మారి బారి నుండి బయట పడవచ్చున్నారు. ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి లేని జీవనవిధానం, మెడిటేషన్, యోగా వంటి ప్రక్రియలు జీవితంలో తప్పనిసరిగా భాగం కావాలని ఆమె సూచించారు.అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య భద్రత చర్యల్లో భాగంగా ఈ అవగాహన సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో వైద్యుల యొక్క పాత్ర చాలా క్రియాశీలకమైనదని రావు కొనియాడారు.అనంతరం డాక్టర్ ప్రీతిని, జి. వి. రావు ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు.కార్యక్రమంలో డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి.మాణిక్యం,పట్టణ ప్రముఖుడు గొల్లపల్లి కృష్ణ మోడరన్ డిగ్రీ కాలేజీ, స్టాఫ్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### జొన్నాడలో ఎంపీ హరీష్ మాధుర్‌తో కలిసి

## పింఛన్లు అందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

- పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది.
- నూతన సంవత్సర కానుకగా ఒక రోజు ముందే పింఛన్లు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - నిరుపేదల కళ్ళల్లో ఆనందం, వారి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ఏపీ బిసి కోఆపరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు అన్నారు. బుధవారం జొన్నాడ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వారిరువురు కల్సి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందజేశారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే 42,182మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18.40కోట్ల రూపాయలు (18,40,27000) పంపిణీ జరుగుతుందన్నారు.పింఛన్ల పంపిణీతో పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈ నెల నూతనంగా కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 59 నూతన పింఛన్లను అందించడం జరుగుతుందని తెలిపారు. అందులో 57 స్పౌజు పింఛన్లు, 2 సికెడి పింఛన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనవరి 12 నుండి 16 వరకు ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలు

## కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి-అమలాపురం

ఉప్పలగుప్తం సురసేన యానాం ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలు జనవరి 12 నుండి 16 వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా అంగరంగ వైభవంగా దూర ప్రాంత పర్యాటకులను ఆకట్టుకునే రీతిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని ఎస్ యానాం బీచ్ నందు గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబ రాల సన్నాహక సమావేశం అధికారులు ప్రజాప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ గత ఏడాది వరకు ఎస్ యానం బీచ్ ఫెస్టివల్ కు రాష్ట్రస్థాయి నుండి సపోర్టు లేదని ఈ ఏడాది నుండి ఎస్ యానం ఆత్రేయపురం ఈవెంట్లకు సపోర్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పర్యాట కులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సంబరాల కు సంబంధించి వన్ వే మార్గాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయాలకు ఆస్కారం ఏర్పడకుండా నిర్దేశిత రహదారులను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పార్కింగ్ స్థలాలను కేటాయించాల న్నారు. ఆర్డీవో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సంబరాలు నిర్వహణ ప్రక్రియ సజావుగా నిర్వహిం చేలా అన్ని కోణాల నుండి పర్యవేక్షించాలన్నారు.జిల్లా మత్స్యశాఖ మరియు రాష్ట్ర విపత్తుల స్పందన దళం బృందం బీచ్ నందు భద్రత రక్షణ చర్యలను చేపట్టాలన్నారు. ప్రధానంగా బీచ్ పరిసర ప్రాంతాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. బీచ్ ఫెస్టివల్ ఈవెంట్లు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహిస్తూ కోనసీమ ప్రాంతానికి విచ్చేసే పర్యా టకులకు చిరస్థాయిగా గుర్తింపు ఉండేలా అన్ని స్థాయిలలో సౌకర్యవంతం చేస్తూ కోనసీమ సముద్ర తీర ప్రాంత విశిష్టతను సాంప్రదాయాలను విశ్వ వ్యాపితం అయ్యేలా ఈ ప్రాంత ఖ్యాతిని ఇనుమ డింప చేయాలని ఉత్సవ నిర్వహకులకు అధికారుల కు జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు స్థానిక శాసనస భ్యులు ఎ ఆనందరావు మాట్లాడుతూ ఈ యొక్క ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలకు వివిధ జిల్లాల నుండి సుమారు లక్ష మంది పర్యాటకులు విచ్చేసేందుకు అవకాశం ఉందన్నారు. వీరికి తగ్గట్టుగా ఏర్పాట్లను అధికారులు చేపట్టాలని ఆయన సూచించారు. స్థానికంగా స్టేడియం ఏర్పా టుకు రూ 4 కోట్ల మేర నిధులు మంజూరయ్యాయ న్నారు. రెస్టారెంట్లు బీచ్ లోకి ప్రవేశం (ఆగమనం) బయటకు వెళ్లే (నిర్గమనం) మార్గాలను స్పష్టంగా నిర్దే శించనున్నట్లు తెలిపారు. అదే స్థాయిలో పరిసరాల పరిశుభ్రత తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలన్నారు రెస్టారెంట్ ను విశాఖపట్నం బీచ్ తరహాలో ఏర్పాటు చేస్తూ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవాలన్నారు. స్థానికంగా కాలభైరవ ఆలయం సత్యమ్మ తల్లి ఆలయాలను టెంపుల్ బీచ్ టూరిజం కింద అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పర్యాటకుల సౌకర్యార్థం తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు సంక్రాంతి పండుగ సంద ర్భంగా పెద్ద సంఖ్యలో సందర్శకులు చేరుకునే అవకాశం ఉందన్నారు.బీచ్ ప్రాంతం సహజసిద్ధంగా, ప్రమాద రహితంగా ఉండేలా లైటింగ్ ఏర్పాట్లు రక్షణ భద్రతా చర్యలు పటిష్ట పరచాల న్నారు. పర్యాటకుల భద్రత అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలన్నారు స్థానిక పోలీసులతో సమ న్వయం తో శాంతిభద్రతల ను పర్యవేక్షించాలన్నారు ప్రాంగ ణంలో మెడికల్ క్యాంప్, అంబులెన్స్ అందుబాటు ప్రథమ చికిత్స పరికరాల సిద్ధం చేయాల న్నారు.హైజీన్ నిబంధన లను అనుసరించే ఫుడ్ స్టాళ్లకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఎస్పీ రాహు ల్ మీనా, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ఆర్డిఓ కే మాధవి మెట్ల రమ ణబాబు డీఎస్పీ మురళీ మోహన్ పి చంద్రమౌళి లంకే భీమేశ్వరరావు పి పద్మనాభం, డి లక్ష్మీనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి



## పెన్షన్ పంపిణీ లో పాల్గొన్న నూతన టిడిపి మండల కన్వీనర్



ప్రజాభూమి, ఎన్ పి కుంట

పెన్షన్ పంపిణీలో నూతన టిడిపి మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు పాల్గొన్నారు మండల కేంద్రంలోని పీర్ల చావిడి సమీపంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు వెలిచలమల నందు తెలుగు యువత అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా నూతన మండల కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ ప్రతి నెల ఒకటో తారీకు నే అందడం జరుగుతుంది అయితే ఈనెల ఒకటో తారీకు కంటే ముందుగా పెన్షన్ అందించి పెన్షన్ దారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నారు. ఆంగ్ల సంవత్సరం జనవరి 1 పురస్కరించుకొని ఒకరోజు ముందుగా పెన్షన్ అందిస్తే వృద్ధులు వితంతువులు వికలాంగులు అందరూ ఆనందంగా ఉంటారన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ఒకరోజు ముందుగా పెన్షన్ పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రమేష్ నాయుడు టిడిపి నాయకులు, మోలా, నరసింహారెడ్డి, నరసింహులు నాయుడు, గోపాల్, మధు వృద్ధులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

### ఆజాద్ నగర్ లో వార్డు పర్యటన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ రాజకీయ పార్టీలకు అతీతంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని ఆజాద్ నగర్ లో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా స్థానికులు రహదారికి మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, అదే విధంగా ఒక క్రొత్త ట్రాన్స్ ఫారంను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మీపతికి ఫోన్ చేసి త్వరితగతిన ఆజాద్ నగర్ లో విద్యుత్ శాఖ పరంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కాగా వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా రహదారులు, మురికి కాలువల నిర్మాణం చేపడతామని, వార్డులో ఉన్న ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల విడుదల అయిన రూ.92.50 కోట్ల నిధులతో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జబీవుల్లా, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, హజ్ కమిటీ స్టేట్ డైరెక్టర్ డైమండ్ బాబా, టీడీపీ మైనార్టీ అధ్యక్షులు అన్వర్, వార్డు ఇంచార్జ్ బుల్లెట్ జియావుల్లా, టీడీపీ నాయకులు రియాజ్, నయాజ్, సాదిక్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఆజాద్ నగర్ లో బుధవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నెలా 1వ తేదీ తెల్లవారుఝామునే పింఛన్ల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతినెలా ఒకటవ తేదీన రూ.4000 లు పింఛన్లను ఇచ్చి ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా భరోసా ఇస్తున్నారని, ఎంతో మంది నిరుపేదలకు ఆర్థికంగా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే క్రొత్త పింఛన్లను విడుదల చేయనుందని, క్రొత్త పింఛన్ల ద్వారా మరింత మంది లబ్ధిపొందనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, హజ్ కమిటీ స్టేట్ డైరెక్టర్ డైమండ్ బాబా, టీడీపీ మైనార్టీ అధ్యక్షులు అన్వర్, వార్డు ఇంచార్జ్ బుల్లెట్ జియావుల్లా, టీడీపీ నాయకులు రియాజ్, నయాజ్, సాదిక్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రిషి విద్యాలయంలో ఉత్సాహంగా నూతన సంవత్సరం వేడుకలు

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు పాఠశాల డీన్ భాస్కర్, సిఎఓ రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్, సిఎఓ రవీంద్ర మాట్లాడుతూ.. నూతన సంవత్సరం విద్యార్థులకు జ్ఞానం, క్రమశిక్షణ మరియు మంచి విలువలు అందించాలని ఆకాంక్షించారు. హెడ్ మాస్టర్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి విజయం సాధించాలని సూచించారు. విద్యార్థులు నూతన సంవత్సర సంకల్పాలను తెలియజేస్తూ ప్రసంగాలు చేశారు. అలాగే ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలు నిర్వహించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఫోటోలతో రూపొందించిన క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ క్యాలెండర్లు విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసం ఆనందాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఏఓ రంగారెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు ఉత్సాహంగా, ఆనందంగా ముగిశాయి.




## షెడ్యూల్ కులాలు, తెగల అభివృద్ధి కోసం కేటాయించిన శాతం ప్రకారం నిధులు ఖర్చు చేసేలా చూడాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి

షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం ఆయా శాఖల పరిధిలో కేటాయించిన పర్సంటేజ్ ప్రకారం పూర్తి స్థాయిలో నిధులు ఖర్చు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖచ్చితంగా ఖర్చు చేసేలా చూడాలని ఆయా శాఖల జిల్లా అధికారులకు సూచించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి కేటాయించిన లక్ష్యం మేరకు ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకా లకింద ఎస్సి, ఎస్టీ లబ్ధిదారులకు లబ్ధి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్డిఏ పరిధిలో క్ష్మనిధి కింద రుణాల మంజూరులో, ఉన్నతి, పీఎంఎఫ్ఎంఈ లక్ష్యాలకు సంబంధించి పురోగతి తీసుకురావాలని, ఉపాధి హామీ కింద ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూర్చాలని, హౌసింగ్, ఏపీఎంఐపీ, అగ్రికల్చర్, సివిల్ సప్లై, మున్సిపాలిటీ ఇతర అన్ని శాఖల పరిధిలో వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడంపై దృష్టి సారించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సోషల్ వెల్ఫేర్ డిడి, డిటిడబ్ల్యువోలు మాట్లాడి షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం కేటాయించిన పర్సంటేజ్ ప్రకారం నిధులు ఖర్చు చేసేలా చూడాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం నిధులను కేటాయించి వాటిని ఖర్చు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, వీలైనంతవరకు అధికారులు లక్ష్యాన్ని చేరుకునేందుకు దృష్టి పెట్టాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలకు లబ్ధి చేకూర్చేందుకు ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జెడ్పి సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి శైలజ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిసిఓ అరుణకుమారి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సిపిఓ అశోక్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి, హార్టికల్చర్ ఉమాదేవి, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, డ్వామా పీడీ విశ్వ జ్యోతి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఈవో ప్రసాద్ బాబు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పింఛన్లు పంపిణీ

- ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల పంపిణీ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే
- నగరంలోని 1,3,17 డివిజన్లు, రుద్రంపేట పంచాయతీల్లో పింఛన్ల పంపిణీ





ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ల పంపిణీ జరుగుతోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పలు కాలనీల్లో పర్యటిస్తూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు పంపిణీ చేశారు. 3,1,17వ డివిజన్లు, రుద్రంపేట పంచాయతీలోని చైతన్య నగర్ కాలనీలో పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్లు అందజేశారు. ఒక రోజు ముందుగానే ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందించడంపై లబ్ధిదారులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. వృద్ధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ పూల నాగరాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ పూల నాగరాజు, ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన కిందిస్థాయి నాయకుడు దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు నేరుగా లబ్ధిదారులు వద్దకు వెళ్లి పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. జనవరి 1వ తేదీన సెలవు రోజు కావడంతో 31వ తేదీనే పింఛన్లు ఇస్తున్నామన్నారు. ఒక అనంతపురం పార్లమెంట్ లోనే 120 కోట్ల రూపాయలు పింఛన్లు అందుతోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 11 కోట్ల రూపాయలు పింఛన్లు ఇస్తున్నట్లు చెప్పారు. తొలి ఐదు సంతకాల్లోనే పింఛన్లు పెంపు ఉందన్నారు. వెయ్యి రూపాయలు పెంచేందుకు గత ప్రభుత్వం ఐదేళ్లు సమయం తీసుకుందని.. తాము ఒక సంతకంతోనే పింఛన్లు పెంచినట్లు తెలిపారు. అర్హతను బట్టి వృద్ధులు, వికలాంగులు, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారికి 4 నుంచి 15 వేల రూపాయల వరకు ఇస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద పదివేల కోట్ల రూపాయలు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అందజేసినట్లు తెలిపారు. శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సర కాలంలో 15 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని.. 20 లక్షల ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. నగరంలో ఇప్పటికే 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. ప్రతినెల కొన్ని కొత్త పింఛన్లు కూడా అందజేస్తున్నామని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు అందుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో అభివృద్ధికి వర్చువల్ శ్రీకారం

- గ్రామాలకు చేరువైన వైద్య, రైతు, పరిపాలనా సేవలు
- ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : మంత్రి సత్యకుమార్ యాదవ్







ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలో చేపట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం వర్చువల్ విధానంలో శుభారంభం చేశారు. మండల కేంద్రంలోని పిహెచ్సి ఆవరణలో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనంతో పాటు విబ్రహ్మణపల్లి తండా ల్లో రామస్వామి తండా, గాండ్లవారిపల్లి, అడ నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లను మంత్రి ప్రారంభించారు. అలాగే రాళ్ల అనంతపురం-కొడవండ్లపల్లి మధ్య గంగిరెడ్డిపల్లి మీదుగా నిర్మించిన కాజ్‌వే వంతెనను కూడా వర్చువల్‌గా ప్రారంభించారు.నిఅనారోగ్య కారణాల వల్ల మంత్రి ప్రత్యక్షంగా హాజరుకాలేకపోయినా, వర్చువల్ ద్వారా కార్యక్రమాలను ప్రారంభిస్తూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలే అభివృద్ధికి పునాదులని, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను 15వ ఆర్థిక సంఘం, పీఎం అభిమ్ నిధులతో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా వృద్ధులు, పేదలు, గర్భిణులకు ప్రాథమిక వైద్య సేవలు, మందుల పంపిణీ జరుగుతుందని చెప్పారు. అలాగే గ్రామ సచివాలయాలు ప్రజలకు ప్రభుత్వ సేవలు దగ్గర చేస్తుండగా, రైతు సేవా కేంద్రాలు రైతులకు అవసరమైన అన్ని సేవలను ఒకే చోట అందిస్తున్నాయని వివరించారు.నిఅనంతరం పూజారి తండా, రామస్వామి తండాల్లో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. పేదల భద్రతకే ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు భరోసా ఇచ్చారు.నిఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. ఫైరోజ్ బేగం, ఆర్డీవో మహేష్, తహసిల్దార్ నారాయణస్వామి, ఎంపీడీవో శకుంతల, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ప్రభాకర్, కోట్ల బాబ్జి, డిఐఓ సురేష్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్వో డా.చెన్నారెడ్డి, స్థానిక వైద్యాధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నాయకుడు తలారి రమేష్



ప్రజాభూమి, ధర్మవరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా బుధవారం ధర్మవరంలోని 32 వ వార్డులో టిడిపి నాయకుడు తలారి రమేష్ ( వంట) లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా తలారి రమేష్ మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు 32 వార్డులో శివరాం నగర్, గిర్రాజ్ కాలనీ, మారుతి నగర్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద నేరుగా లబ్ధిదారులకు సచివాలయం సిబ్బంది అధికారులతో కలిసి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు గౌరవంగా బ్రతకాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సొమ్మును ప్రతినెల ఒకటవ తేదీన అందిస్తుందని అన్నారు. ఎటువంటి దుబరా ఖర్చులు చేయకుండా మంచిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు తలారి రమేష్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవతను చాటుకున్న టిడిపి నాయకులు సందా రాఘవ



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని శారద నగర్కు చెందిన రామాంజనేయులు వయసు రిత్యా ఆరోగ్య సమస్యలతో మృతి చెందడం జరిగింది. అంత్యక్రియలు చేయడానికి కొడుకులు కూడా ఎవరూ లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్న భార్య తులసమ్మ తారక్ చేయుట ట్రస్ట్ కు తెలిపింది. దీంతో తారక్ ట్రస్ట్ అధ్యక్షులు రామాంజి ప్రముఖ చేనేత నాయకులు, టిడిపి నాయకుడు సందా రాఘవా కు సమాచారాన్ని అందజేశారు. సందా రాఘవా వెంటనే స్పందించి అంత్యక్రియలకు కొరకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సందా రాఘవ మరోసారి వారు మానవతను చాటుకున్నారు. ఈ సందర్భంగా తారక్ చేయుట ట్రస్ట్ వారు దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న ప్రభుత్వం

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే గొంతులను ప్రభుత్వ పెద్దలు అణితివేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, విద్యార్థులు, యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులను తోడి విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడాన్ని ఖండించారు. తక్షణమే ఓపెన్ చేసిన రౌడీషీట్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన నాయకత్వం రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజూస్ సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు తోడి విద్యార్థి, యువజన నాయకులపై రౌడీషీట్ ఓపెన్ చేయడంపై మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాత కేసులు తొలగిస్తామని అనేక సభలు, సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువజనులు, ఉపాధ్యాయులు, కార్మికులు ఉద్యమాలు చేస్తున్నటువంటి అనేక సంఘాలకు హామీలు ఇచ్చారని. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరైతే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అణిచివేయాలని ఏం సమాచారం చూస్తోందన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఒక హిట్లర్ పరిపాలనను తలపిస్తూ రౌడీ షీట్లు, పీడీ యాక్ట్ లు ఓపెన్ చేసి ఉద్యమాలను అణిచివేయాలన రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. విద్యార్థి సంఘాల నాయకులు హత్యలు, మానభంగాలు చేయడం లేదని, విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్నటువంటి నాయకులపై ప్రభుత్వం రౌడీషీట్ ఓపెన్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. తమ హక్కులపై ప్రశ్నిస్తున్న విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బద్రి, దినేష్, కిరణ్, యశ్వంత్, అభి, సాయి, కిషోర్, కమల్, జేబీవుల, తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి హక్కులు ప్రశ్నిస్తే.. విద్యార్థి, యువజన సంఘాల నాయకుల పైన రౌడీ షీట్ ఓపెన్ చేస్తారా?

- ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాకపోతే పదవి నుంచి తప్పుకోండి
- విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన రౌడీషీట్‌ను వెంటనే ఎత్తివేయాలి
- మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు డిమాండ్




ప్రజా భూమి తొండూరు

విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య మరియు యువజన సమాఖ్య నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం రౌడీ షీట్ ను ఓపెన్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు తొండూరు స్థానిక కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూని విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇవ్వగలం పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి నేడు విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండించారు.తక్షణమే ఓపెన్ చేసిన రౌడీషీట్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన నాయకత్వం రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజు సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగింది, నేడు రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేశారని మండిపడ్డారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాత కేసులు తొలగిస్తామని అనేక సభలలో సమావేశాలలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు తన కుమారుడు నారా లోకేష్ గారు ఎన్నికల సమయంలో విద్యార్థులకు యువజనలకు ఉపాధ్యాయులకు కార్మికులకు ఉద్యమాలు చేస్తున్నటువంటి అనేక సంఘాలకు హామీలు ఇచ్చారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరైతే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వాళ్లను అణిచివేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించేటువంటి వారు ఈ రాష్ట్రంలో ఎవరూ ఉండకూడదనేటువంటి ఉద్దేశ్యంతో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఒక హిట్లర్ పరిపాలనను తలపిస్తూ రౌడీ షీట్లు, పీడీ యాక్టు ఓపెన్ చేసి ఉద్యమాలను అణిచివేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు, విద్యార్థి సంఘాల నాయకులు మర్డర్లో,మానభంగాలలో రేప్ లు చేయలేదని విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్నటువంటి నాయకుల పైన మీ ప్రభుత్వం రౌడీషీట్ ఓపెన్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. తమ హక్కులపై ప్రశ్నిస్తున్న విశాఖపట్నం ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బత్తల శివతేజ ఏఐటియుసి నాయకులు బత్తల మల్లేష్ అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవాచారి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం
### రైటింగ్ ప్యాడ్స్‌తో పాటు నగదు బహుమతులు ప్రకటించిన జనార్దన్ రెడ్డి



ప్రజా భూమి తొండూరు

కర్నూలుకు చెందిన కీర్తిశేషులు, రేనాటి చంద్రుడు మరియు అపర దానకర్ణుడిగా పేరొందిన బుడ్డా వెంగల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా, దీనబంధు వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు జనార్దన్ రెడ్డి గారు విశేషమైన సేవాకార్యక్రమాన్ని నిర్వహించారు. తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ రైటింగ్ ప్యాడ్స్‌ను అందజేశారు.నిని విద్యార్థులకు మరింత ఉత్సాహం కలిగించిన ప్రకటనిఈ కార్యక్రమంలో భాగంగా, రాబోయే పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచే విద్యార్థులకు రూ.10,000 నగదు బహుమతి అందజేస్తామని జనార్దన్ రెడ్డి గారు ప్రకటించారు. ఇది విద్యార్థుల్లో మరింత ఉత్సాహం, పట్టుదల పెంచే చర్యగా ప్రశంసలు అందుకుంది.నినిమండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ గారు ఈ కార్యక్రమానికి హాజరై, దాతలు అందించిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ, జనార్దన్ రెడ్డి వంటి దాతలు పాఠశాల విద్యార్థులకు చేసిన దాతృత్వం వెలకట్టలేనిదని ప్రశంసించారు.మరిన్ని దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నినిఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

వైయస్సార్ కడప జిల్లా ప్రజలకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి 2026 నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యాలతో, ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 కొత్త సంవత్సరంలోనైనా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఎరువుల ధరలు మళ్లీ పెరగడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. ప్రభుత్వం రైతుల పైన కక్ష సాధింపు చర్యలను మానుకోవాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుం టుందన్నారు. ప్రతి మనిషిలోను కొత్త సంవత్సరం నుండి మార్పు రావాలన్నారు.

## వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు కొత్త సంవత్సరానికి ఒక్కరోజు ముందే వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్పంచ్ అన్ని సచివాలయాలు పరిధిలో నడుస్తూ కొత్తగా మంజూరైన వృద్ధాప్య పెన్షన్ రుద్రవరం షాహిదాకు అందించారు. గత ప్రభుత్వ హయాంలో తనకు పింఛన్ రాలేదని ప్రస్తుతం సర్పంచ్ సుధాకర్ నాయుడు కృషి వల్ల తనకు కొత్త పింఛన్ మంజూరు అయిందని ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసింది అలాగే నూతన సంవత్సరంలో వృద్ధులు ఉత్సాహంగా సంతోషంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గం ఇన్చార్జ్ రీతీష్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ మరియు సచివాలయ సిబ్బంది కలిసి వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షరీఫ్, మాజీ పంచాయతీ మేంబర్ గుర్రప్ప సచివాలయ సిబ్బంది కోత మిల్లు యజమాని వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాదలకు బట్టల పంపిణీ



ప్రజాభూమి పోరుమామిళ్ల

ఏ దిక్కు మొక్కు లేని తల్లిదండ్రులు లేని పిల్లలకు, భర్త చనిపోయిన వితం తువులకు క్రిస్ మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు, వేడుకలను పురస్కరించుకుని అమగంపల్లి విచారణ గురువులు రెవ.పాదర్ సగిలి థామస్ (జూనియర్) పంపిణీ చేశారు. కాశినాయన మండలంలోని అమగంపల్లిలో సుమారు 240 మంది వితంతువులకునిచీరలు,30 మంది తల్లిదండ్రులు లేని పిల్లలకు బట్టలు, ఆట వస్తువులు,స్వీట్స్ నిపంపిణీ చేశారు.ఆస్ట్రియాకు చెందిన మరియ హియిర్నిక్,డాక్టర్ మరియ, మరీ, ఇల్లియాస్,అంతోనియుస్, డాక్టర్ మగ్దలేనా ఆర్థిక సహాయంతో అమగంపల్లి విచారణ గురువులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదలు, వితంతువులకుక్రిస్మస్, నూతని సంవత్సరంశుభసందర్భంగాబట్టలుపంపిణీ చేస్తున్నామన్నారు. విదేశాల్లో ఉన్నవారి సహాయ సహకారాలతో ఇంకాఅనాదలకు సేవలు అందిస్తామన్నారు.

## రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలు పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండలములోని కొన్ని గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, రీ సర్వే జరిగిన గ్రామములలో గత ప్రభుత్వము లో మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకముల స్థానములో కొత్త పట్టా పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణి పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున మీకు గతములో మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకములను తిరిగి ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకములను పొందాలని ఆయన కోరారు. జనవరి 2,3 తేదీలలో రాగి మానుపల్లె రైతులకు గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయంలో కొత్త పాసుబుక్కులు పంపిణీ చేస్తామని అలాగే రచ్చుమారి పల్లె లో 6,7 తేదీలలో గ్రామంలోని రామాలయంలో పంపిణీ కార్యక్రమమును చేపట్టినట్లు ఆయన తెలిపారు. 8 9 తేదీలలో కణం పల్లె రైతులకు గ్రామంలో ఉన్న పాఠశాల వద్ద పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ మూడు గ్రామాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పంపిణీ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కావున రైతులు ప్రజలు రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.


## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



ప్రజాభూమి పులివెందుల

పులివెందులపట్టణంలోని స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో మున్సిపాలిటీ పరిధిలో నీళ్లు వదిలే సుబ్రమణ్యం పదవి విరమణ కార్యక్రమాన్ని ఆయనతోపాటు పట్టణంలో నీళ్లు వదిలే ఉద్యోగు లు పదవి విరమణ కార్యక్రమం బుధవారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ లు ముఖ్యఅతిథిగా హాజరై సుబ్రమణ్యం ను వారు దుశ్యాలవాతో, పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సుబ్రమణ్యం ఏ వీధికి నీళ్లు వదిలేందుకు డ్యూటీ వేసిన అక్కడ ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకున్నారన్నారు.చిన్న చిన్న ఒడిదుడుకు లు ఉన్న వాటిని సర్దుబాటు చేసుకుని ముందుకు వెళ్లే వ్యక్తి సుబ్రమణ్యం అన్నారు. ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మల సహకారంతో 30 ఏళ్ల నుంచి మున్సిపాలిటీలో నీళ్లు వదులుతూ వార్డు ప్రజలకుసేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందాన న్నారు. ఇన్నేళ్లుగా ప్రజలకు సేవ చేయడం సంతృప్తి నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తాం -వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల


పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటివ వార్డు పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన పులివెం దుల నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఫక్రుద్దీన్ లు వారి కేటాయించిన వార్డు కమిటీ నియామకా లను పూర్తి చేసి బుధవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచితస్థానం కల్పించ డం జరుగుతుందన్నారు. వార్డ్ కమిటీలకు గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ కార్డు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో కష్టపడి పనిచేసిన వారికి పదవులు కూడా ఉంటాయన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా

జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫారసులు వరకు ప్రతినెల 30వ తేదీన ఎస్సీ ఎస్టీ ఆవాసాలలో పౌర హక్కుల దినోత్సవం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ వర్గాలు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని జిల్లా నిఘా కమిటీ సభ్యులు రాజశేఖర్ ఆకాంక్షించారునిబుధవారం నాడు బిఏ నాగిరెడ్డిపల్లి ఎస్టీ కాలనీలో సర్పంచ్ చెంచర్లపల్లి రెడ్డయ్య నిఅధ్యక్షతన అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండనితహసిల్దార్ క్రాంతి కుమార్, మండల అభివృద్ధి అధికారి రెడ్డనిమ్యండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శోభ నిజిల్లా నిఘా కమిటీ సభ్యులు రాజశేఖర్ పాల్గొన్నారునిఈ సందర్భంగా మండల తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని అభివృద్ధిలోకి రావాలని షెడ్యూల్ కులాలు షెడ్యూల్ జాతుల అత్యాచార నిరోధక చట్టం గురించి ప్రజలకు వివరించారు నిమండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శోభ మాట్లాడుతూ పిల్లలను క్రమశిక్షణగా ఉన్నత చదువులు చదివించుకోవాలని ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మహిళా పోలీసులు నా దృష్టికి గాని తీసుకొస్తే వెంటనే న్యాయం చేస్తామని అన్నారు. పలు భూ సమస్యలు సురభి రత్నమ్మ సర్వేనెంబర్ 1747 విస్తీర్ణం 1- 73 సెంట్లు నిసు మారు 20 సంవత్సరాల అనుభవంలో ఉన్నాయి కోటే రామకృష్ణమ్మని వారు పట్టా పొందాలని తాసిల్దార్ దృష్టికి తెచ్చారు నిసర్వేనెంబర్ 1746 నందు భూమి అనుభవంలో ఉన్నామని వేరే వారి పొట్ట పొందారని శాంతమ్మ తాసిల్దార్ కు విన్నవించారునిసర్వే నెంబరు 511/2 నివిస్తీర్ణం నాలుగు ఎకరాల 75 సెంట్లు భూమిని వేరే వాళ్ళు ఆక్రమించుకున్నారు సమస్య పరిష్కరించాలని సభ దృష్టికి ఎర్రగుడి మారక్క తెచ్చారు నిఅనుభవంలో ఉన్న భూమి సర్వే నెంబర్ గుర్తించి పట్టా మంజూరు చేయాలనినితోటి మేకల సుబ్బలక్ష్మి కోరారు నిఆధార్ నమోదు బర్త్ సర్టిఫికెట్ మంజూరు సిఫారసు చేయాలని తాసిల్దార్ నినలుగురు అర్ఫాన్స్ సెమీ అర్ఫాన్స్ పిల్లలకు కోరారు పౌర హక్కుల దినోత్సవం లో వచ్చిన సమస్యలను సత్వర పరిష్కారం చూద్దామని మండల తాసిల్దార్ క్రాంతి కుమార్ తెలిపారునిఈ కార్యక్రమంలో సర్పంచ్ చంచర్లపల్లి రెడ్డయ్య కోనంపేట సర్పంచ్ లక్ష్మీనారాయణ గ్రామ రెవెన్యూ అధికారి భార్గవ్ పంచాయతీ కార్యదర్శి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## రీ సర్వే పాస్ పుస్తకాలు పంపిణీ



ప్రజా భూమి తొండూరు:

మండలంలోని సైదాపురం,జాలపర్తి సంబంధించిన పాస్ పుస్తకాలు జనవరి 02 నుంచి రీ సర్వే పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ బి రామచంద్రుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి రెండో, మూడో తేదిలు రెండు రోజులపాటు సైదాపురం గ్రామంలో ప్రాథమిక స్కూల్లో గ్రామసభ నిర్వహించి రీ సర్వే జరిగిన 554 ఈపాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సామాజిక పింఛన్ల పంపిణీ..



ప్రజా భూమి తొండూరు:

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని బుధవారం ఉదయం ఏడు గంటల నుంచే ప్రారంభించారు. మండల పరిధిలోని గోటూరు గ్రామానికి చెందిన డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ అన్నారెడ్డి వెంకటలక్ష్మీ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రేపు నూతన సంవత్సరం సెలవుదినం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు డిసెంబర్ నెలలో రెండు సార్లు ఫించన్లు పంపిణీ చేయడం ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కించుకున్నారని ఆయన కొనియాడారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష పూజలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవా రం ఉదయాన్తమాన ఆలయ ప్రధాన అర్చకులు సాయి, మధు, గురుస్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన బిల్వ అర్చన, అష్టోత్ర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రాన విశేష పూజలు, కార్తీక మాసం, 365 రోజులలోను ప్రతి నిత్యము ప్రతి బుధవారం రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వా హకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నసిపిరెడ్డి దశరథరెడ్డికి ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రాపురం



చిత్తూరు జిల్లా, వెదురుకుప్పం మండలం, పచ్చికాపలం పంచాయతీ, నక్కలాంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన నసిపిరెడ్డి దశరథరెడ్డిని నడవలూరు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బుధవారం నక్కలాంపల్లిలో నసిపిరెడ్డి దశరథ రెడ్డి పదవి విరమణ చేసి స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. 30 సంవత్సరాలుగా రామచంద్రపురం, వెదురుకుప్ప మండలాల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. దశరథరెడ్డి జన్మదినం, పదవీ విరమణ ఒకే రోజు కావడంతో మిత్రులు అభిమానులు దుశ్శాలువ, గజ పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలియజేశారు. దశరథ్ రెడ్డి తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని కోరుకుంటూ అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ రెడ్డి, రజిని, కమలాకర్ రెడ్డి, యోగానంద రెడ్డి, సతీష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాదితునికి నినిసి ఎం సహాయ నిధి

## రూ. 2,52,834 మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి –నగరి

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2లక్షల 52 వేల 834 రూపాయలను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మంజూరు చేయించారు.నగరి రూరల్ మండలం పరిధిలోని వి ఎన్ ఆర్ పేట కు చెందిన సి. భువన కుమార్ కు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రు. 2,52,834 రూపాయలు మంజూరు చేయించారు.నిఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ రెఫెరల్‌తో అప్లై చేసిన 24 గంటల్లో ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయం మంజూరు చేసింది.ని చెన్నైలోనే ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయనకు ఈ అమోంట్ నేరుగా వైద్యశాలకు అందేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు.దీంతో వారి కుటుంబ సభ్యులు ఆపదలో వున్న తమ కుటుంబ సభ్యునికి ఎమ్మెల్యే సహకారంతో ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# హ్యాపీ న్యూయియర్ అంతటా శుభాకాంక్షల కోలాహలం

ప్రజాభూమిప్రతినిధి – నగరి







నూతన సంవత్సరం అని తలచుకోగానే ఒక ఉద్వేగం.. అంతులేని ఉత్సాహం.. రాత్రి 12 గంటలు ఎప్పుడెప్పుడు అవుతుందా అని ఎదురుచూసే క్షణం.. యువత సంబరాలు ఏర్పాటుచేసుకొని మిడ్‌నైట్ ఆనందం కోసం ఎదురుచూసే వారు. హ్యాపీ న్యూయియర్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకునేవారు. అయితే ఈ ఏడాది 30 పోలీస్ యాక్ట్ ఉండటంతో అర్ధరాత్రి సంబరాలు కనిపించలేదు. ఆంక్షలు ఎక్కువగా ఉండటంతో యువత జోష్ కొద్దిమేర తగ్గినట్టు కనిపించింది. అందరూ ఫోన్లద్వారా, మెసేజ్‌ల ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దుకాణాల వద్ద నూతన సంవత్సర క్యాలెండర్లు, డెకరేషన్ వస్తువులు వేలాడదీసారు. క్యాలెండర్ల కొనుగోలుకు జనం ఆశక్తి చూపారు. బేకరీలు న్యూయియర్ కేక్‌లను సిద్ధం చేసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు ఆలయాలు ముస్తాబవుతున్నాయి. పట్టణ పరిధిలోని కరియమాణిక్య స్వామి ఆలయంలో విచ్చేసే భక్తుల కొరకు టీటీడీ వారి క్యాలెండర్లు, డైరీలు విక్రయాలకు సిద్ధం చేస్తున్నారు. రాజీవ్‌నగర్ గుట్టపై ఉన్న షిరిడిసాయి దివ్యదామంలో నూతన సంవత్సర ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక హారతి పూజలు నిర్వహించనున్నారు. నినిఆకట్టుకున్న 2026 దోనినినూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ దేశమ్మ దేవాలయంసమీపం గల హోటల్‌లో 2026 ఆకారంలో దోస వేయడం ప్రత్యేకతను సంతరించుకుంది.దోసను పలువురు ఆశక్తిగా తిలకించారు.

# భక్తులకు అన్నదానం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

మున్సిపల్ పరిది ఏకాంబరకుప్పం వద్ద గల సుబ్రమణ్యస్వామి ఆలయం వద్ద కార్తీక వ్రతమును పురస్కరించుకొని భక్తులకు భారీగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక అలంకారం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కర

ప్రజాభూమిప్రతినిధి – నగరి



ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం వారు నూతనంగా సిద్ధం చేసిన 2026 సంవత్సరపు క్యాలండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దేశమ్మ దేవాలయ కమిటీ సభ్యులు లాయర్ సోమసుందరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై క్యాలెండర్లను ఆవిష్కరించి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సుందరం, అధ్యక్షులు పలనివేల్, ఉపాధ్యక్షులు వాసు, కార్యదర్శి వైద్యనాథన్, ఉపకార్యదర్శి జయప్రభు తదితరులు పాల్గొన్నారు.

# బలమైన అడుగులకు 2025 పునాది వేసి, ఓ మైలురాయి నిలిచింది

- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకునేందుకు పునాదులేసింది
- చిత్తూరు పార్లమెంటు దశను మార్చేదిశగా గొప్ప సంస్కరణలకు నాంది పలికింది
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 2047 విజన్ను సాకారం చేసేందుకు దోహదం చేసింది
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు
- చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ

ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు బ్యూరో



2025 బలమైన అడుగులకు పునాది వేసి, ఓ మైలురాయి నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు.అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకునేందుకు పునాదులేసిందని చెప్పారు. చిత్తూరు పార్లమెంటు దశను మార్చేదిశగా గొప్ప సంస్కరణలకు నాంది పలికిందన్నారాయన.నిఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 2047 విజన్ను సాకారం చేసేందుకు దోహదం చేసిందన్నారు.2025కు వీడ్కోలు పలుకుతూ.., 2026 ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్లు బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో నితెలిపారు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు ఆయన ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా 2025లో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిలో తాను భాగస్వామ్యమైన అంశాలను నెమరు వేసుకున్నారు. 2024-2025 వార్షిక సంవత్సరంలో చిత్తూరు పార్లమెంటు పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో భాగంగా సిసి రోడ్లు, అంగన్ వాడి సెంటర్లకు ప్రహరీ గోడల నిర్మాణాలు, గోకులం షెడ్లు, పశువు దాహార్తిని తీర్చేందుకు తొట్ల ఏర్పాటు నికోసం సుమారు 5కోట్ల రూపాయల ఎంపీ నిధులు, అదేవిధంగా 7 వరకు నరేగా ఫండ్స్ మంజూరు చెసినట్లు పేర్కొన్నారు.ఇందులో కొన్ని పనులు పూర్తి కాగా, మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయన్నారు.నిచిన్న తరహా, పెద్ద తరహా పరిశ్రమల ఏర్పాటుతో చిత్తూరు పార్లమెంటులో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపవచ్చునన్న దృఢ సంకల్పంతో చిత్తూరు కేంద్రంగా ఎం.యస్.ఎం. ఈ ల పై యువతీ యువకులకు అవగాహన సదస్సును నిర్వహించి, యువతను చైతన్య పరిచినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇది సత్ఫలితాలను ఇస్తోందన్నారు. చిత్తూరు పార్లమెంట్ పరిధిలో ఏటా మామిడి రైతుల పడుతున్న కష్టాలను తాను స్వయంగా చూశానని చెప్పిన ఎంపీ దగ్గుమళ్ళ,చిత్తూరు పార్లమెంటు వేదికగా మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో, దీనికి సంబంధించిన డిపో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంలో కదలికలు తీసుకొచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా చిత్తూరు నుంచి కాట్పాడి వరకు రైల్వే డబుల్ ట్రాక్ రోడ్లు.కాణిపాకం,కుప్పం మీదుగా బెంగళూరు వరకు జాతీయ రహదారుల ఏర్పాటుకు తన శ్రమ ఫలితంగా బీజం పడిందన్నారు. నికేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో లక్షలరూపాయలతో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేసినట్లు చిత్తూరు ఎంపీ గుర్తు చేశారు. కుప్పం, చిత్తూరు కేంద్రంగా కేంద్రీయ విద్యాలయాల స్థాపనకు కూటమి ప్రభుత్వం ఆమోదంతెలిపినట్లు చెప్పారు. తాజాగాఎంపీ నిధులతో జీడి నెల్లూరు నియోజకవర్గంలోని పంచాయతీలకు 20 ఈ- ఆటోలను అందించిన విషయాన్ని ఆయన సందర్భంగా తెలియజేశారు.ని ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి పరంగా 2025 సంవత్సరం ఓమైలురాయి నిలిచిందనడంలో ఏమాత్రంసందేహం లేదన్నారు చిత్తూరు పార్లమెంటుసభ్యులు ప్రసాదరావు.

# ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా

## ఎం ఎస్ ఎంఈ డైరెక్టర్ ఎన్. చినబాబు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం





ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎం చిన్నబాబు తెలిపారు. బుధవారం మండలం లోని సి రామాపురం గ్రామంలో లబ్ధిదారులకు స్థానిక టిడిపి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లను ఒకటవ తేదీ ఆంగ్ల నూతన సంవత్సరం కావడంతో ఒక్కరోజు ముందే సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తున్నదని పేర్కొన్నారు. లబ్ధిదారులకు పింఛన్ నగదు సక్రమంగా అందుతున్నాదా..... లేదా...అని లబ్ధిదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. సామాజిక భద్రత పింఛన్లు ఇస్తున్నది ఎవరిని అడిగితే సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు లోకేష్ అని లబ్ధిదారులు చెప్పడంతో ఆయన వారిని అభినందించారు. మండలంలో నాలుగు కొత్త పింఛన్లు( సి కే డి యు, వృద్ధాప్య, వితంతు, వికలాంగు) మంజూరయ్యాయని ఎంపీడీవో పులిరాం సింగ్ తెలిపారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను సచివాలయ 98 పంపిణీ చేశారని ఆయన తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు చైర్మన్‌కు ఘన సన్మానం





ప్రజా భూమిప్రతినిధి – నగరి

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కొట్టె సాయిప్రసాద్‌ను స్థానిక కాపుసంఘం నేతలు ఘనంగా సన్మానించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారి నగరి నియోజకవర్గ కాపుసంఘ కార్యాలయానికి బుధవారం విచ్చేశారు. ఆయనను కాపుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎంవి బాబు .జాతీయ కాపు సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి పి. గోపి రాయల్.ఆధ్వర్యంలో కాపుసంఘం నేతలు దుస్సాలువలతోను, పూలదండలతోను సత్కరించి డైరీలు, క్యాలెండర్లు. తిరుమల శ్రీనివాసుని శిలావిగ్రహం అందజేశారు. అనంతరం నేత్ర దేవత దేశమ్మ ఆలయానికి వెళ్లిన కుటుంబ సమేతంగా వెళ్లిన ఆయన అమ్మవారిని దర్శించుకొని ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుసంఘం బలోపేతానికి తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కాపు సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి పి. గోపి రాయల్, ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేజే కుమార్, దేశమ్మ ఆలయ పాలకమండలి సభ్యులు సోమ సుందరం. సభ్యులు గాలి అయ్యప్ప రాయల్, కదిరివేల్ రాయల్, జగదీశ్ రాయల్, మణి రాయల్, గాంధీ రాయల్, శేఖర రాయల్, రాజా రాయల్, రాజీవ్ నగర్ మణి రాయల్, తపాల శంకర్ రాయల్, దివాకర్ రాయల్, టీవీ వాసు రాయల్, సోము రాయల్. ఢిల్లీ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# కీళపట్టుకు రాకపోకలు ఆపివేత



ప్రజాభూమిప్రతినిధి – నగరి

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా కీళపట్టు గ్రామం నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. సర్వీసు రోడ్డు పనులు జరుగుతున్నందున కీళపట్టు గ్రామం నుంచి జాతీయ రహదారిపైకి ఎవరూ రాకుండా రోడ్డుపై రాళ్లు మట్టి పోసి అడ్డుకట్ట వేశారు. సర్వీసు రోడ్డు వేసేంతవరకు కీళపట్టు ప్రజలు నగరి మీదుగా వచ్చి బైపాస్‌లో వెళ్లాల్సి ఉంది.

# ఉపాధి హామీతో ప్రతి కుటుంబానికి 100 రోజులు పని 30,700 ఆదాయం

## డ్వామా సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్

ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలం వి.ఎన్.పురం గ్రామ పంచాయతీలో జరుగుతున్న పెర్క్యూలేషన్ పాండ్ పనులను డ్వామా పథక సంచాలకులు సి.వి. శ్రీనివాస ప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడిన ఆయన, ఈ ఆర్థిక సంవత్సరంలో పని చేసిన ప్రతి కుటుంబం 100 రోజుల పని పూర్తి చేసి 30,700 వేతనం పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా శ్రామికులకు ఉపాధి కల్పించడమే కాకుండా కమ్యూనిటీ ఆస్తుల సృష్టితో గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి పంచాయతీలో కనీసం 25 ఫారం పాండ్లు త్రవ్వుకునేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.నిఎన్.ఎం.యం.ఎస్ హాజరులో 100 శాతం పారదర్శకత పాటించాలని, తప్పిదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఉపాధిహామీపథకం ద్వారా పండ్ల, పూల తోటల పెంపకానికి రైతులకు మూడేళ్లపాటు ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. సరిత, కార్యక్రమాధికారులు ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, దేవరీ సిబ్బంది ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ వద్ద నిరంతశీర పటిష్ట భద్రత ఉండేలా చూసుకోవాలి

## ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట:





జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24-7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఈవీఎం గోదామును బుధవారం రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియు ఎస్డిసి సుధారాణి, శ్రీ కాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ప్రసాద్, రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్కోప్ సంస్థచే ముంపు బాధితులకు గ్యాస్ సిలిండర్లు, కుట్టు మిషన్లు, దుస్తులు పంపిణీ

- సంస్థ ఫౌండర్ పార్టీపన్ సేవలను అభినందించిన ఎమ్మెల్యే ఆదిమూలం
- ముంపు బాదితులను అన్నీ విధాలుగా ఆదుకుంటాంనిని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- కెవిబి పురం లో ఎన్టీఆర్ బరోసా ఫించన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం





కేవిబి పురం మండలంలోని పెద్ద రాయల చెరువు ముంపు బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బరోసా కల్పించారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కేవిబి పురం మండలంలోని కలత్తూరు, పాతపాలెం లలో పర్యటించి గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థ దాతృత్వంతో ముంపు బాధిత కుటుంబాలకు గ్యాస్ సిలిండర్, టైలరింగ్ కుట్టు మిషన్లు, దుప్పట్లు, బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులను ఆదుకుంటున్న గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థ తో పాటు బాధితులకు అండగా నిలుస్తూ తమ వంతు సాయం అందించిన మిగిలిన స్వచ్ఛంద సంస్థలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వంతో పాటు పలువురు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవడానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. సాటి మనుషులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాలనే ఆలోచన కలగడంతో పాటు దానిని ఆచరణలో పెట్టడం గొప్ప విషయం అని ఎమ్మెల్యే కొనియాడారు.నినికెవిబి పురం లో ఎన్టీఆర్ బరోసా ఫించన్ లు పంపిణీనినిరాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఒక రోజు ముందే జనవరి నెల కు సంబంధించిన ఎన్టీఆర్ బరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మండల కేంద్రమైన కెవిబి పురం లో బుధవారం ఉదయం ప్రారంభించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి వృద్ధులు, ప్రత్యేక అవసరాల వ్యక్తులు, వితంతువులు, దయాలసిస్ పేషంట్లు, ఒంటరి మహిళలకు ఫించన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నీ రకాల పేదవారిని గుర్తించి కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేసియస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగో ఫెస్టివల్ - 2026 ను అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

## ఫ్లెమింగో ఫెస్టివల్ ను పండుగ వాతావరణం లో చేపడుతాం : సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



ప్రజాభూమి ప్రతినిధి - సూళ్లూరుపేట



జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ - 2026 ను అత్యంత ప్రజారంజకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.బుధవారం సూళ్లూరుపేట లోని స్థానిక టీవీ ఆర్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఫ్లెమింగో ఫెస్టివల్-2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, సూళ్లూరుపేట శ్రీకాళహస్తి ఆర్ డిఓలు కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి,పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, డిఎస్పీలతో కలిసి కోఆర్డినేషన్ మీటింగు ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ...జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ - 2026 ను విన్నూతంగా అందరిని ఆకర్షించేలా, ప్రజారంజకంగా నిర్వహించాలన్నారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నా ఫ్లెమింగ్ ఫెస్టివల్ ని జరుపుకోవడం జరిగిందని ఈ సంవత్సరం రెండు రోజులు పాటు ఏడు జరుగుతుందన్నారు.సూళ్లూరుపేట,నేలపట్టు, బి వి పాల్యం, అటకానితిప్ప, ఇరుకుం ఐలాండ్ ,శ్రీ ప్రాంతాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్ , సాంస్కృతిక కార్యక్రమాలను ఫెస్టివల్ చాలా పెద్ద కార్యక్రమని, అందుకు తగ్గ అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఫెస్టివల్ ను విజయవంతం చేయడం జరిగిందని ఈ సంవత్సరం కూడా రాజకీయ నాయకులు, జరిగేలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందుకు తగిన విధంగా



రు. గత సంవత్సరం మూడు రోజులపాటు ప్రాంతాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం సిటీ, ఉబ్బలమడుగు జలపాతం తదితర చేపట్టాలని సూచించారు. సూళ్లూరుపేట ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్లెమింగో చేపట్టాలన్నారు. గత సంవత్సరం ఫ్లెమింగో మీడియా సహకారంతో విజయవంతంగా అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళి కలను సిద్ధం చేసుకోవాలన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు..బీవి పాలెంలో అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్, హార్ట్ ఎయిర్ బెలూన్స్ ప్లాన్ చేస్తున్నామన్నారు.ఇరుకం నందు బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ పర్యాటక ప్రాంతాలలో అవసరమైనరోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అటకాని తిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. జనవరి,2026 10, 11 వ తేదీలో జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్ ను పండుగ వాతావరణంలో చేపడుతామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. గతంలో నిర్వహించిన ఉత్సవాన్ని అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని అదే రీతిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ను అధికారులందరూ అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలన్నారు. నేలపట్టు,బీవీ పాలెం వద్ద మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్లం పరశురామేశ్వర స్వామి దేవస్థానం యూట్యూబ్ ఛానల్ ప్రారంభం - ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

## గుడిమల్లం పరశురామేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలోని పరశురామేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ బుధవారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం పరశురామేశ్వర స్వామి దేవస్థానం వారి యూట్యూబ్ ఛానల్ ను బటన్ నొక్కి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుడిమల్లం లో ఉన్న పరశు రామేశ్వర స్వామి గుడి భారత దేశంలోనే అతి ప్రాచీనమైన శివుని దేవాలయాలలో ఒకటిగా ప్రసిద్ధి పొందినదని





తెలిపారు. ఇక్కడ దేవాలయంలో ఉన్న విగ్రహం చుట్టుపక్కల ఎక్కడా లేనివిధంగా ప్రత్యేకమైన విగ్రహమని , విశిష్టమైన గుడి అని తెలిపారు.దేశ నలుమూలల నుండి కూడా ఈ దేవాలయాన్ని దర్శించడానికి సందర్శకులు వస్తుంటారని అన్నారు.ఈ దేవాలయం జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి ద్వారానిర్వహించబడుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని నిర్ణయించింద న్నారు. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనుమతి మంజూరు చేసిందని తెలిపారు. ఈ ప్రాంతంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అభివృద్ధిపరిచే విధంగా అలాగే దేవాలయానికి వచ్చే భక్తులకు కూడా మెరుగైన సౌకర్యాలు చేయు విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దేవాలయానికి బోర్డును ఏర్పాటు చేసి చైర్మన్ ను నియమించడం జరిగిందని వీరి సలహాలు,సూచనలతో మరింతగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందులో భాగంగా నేడు యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. తిరుపతికి వచ్చే యాత్రికులు, భక్తులు ఈ దేవాలయాన్ని సందర్శించాలని, దేవాలయ విశిష్టతను కూడా తెలుసుకొని స్వామివారి ఆశీస్సులకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, గుడిమల్లం ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయం ఈవో రామచంద్రారెడ్డి, ఏర్పేడు తాహసిల్దార్ భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యం,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# పట్టాదారు పాస్ పుస్తకాలను పట్టాదారులకు పంపిణీ చేయాలి- జాయింట్ కలెక్టర్ ఎన్. మోర్య

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:





పట్టాదారు పాస్ పుస్తకాలను పట్టాదా రులకు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎన్. మోర్య అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని వీసీ హాల్ నుండి డిఆర్ఓ నరసింహులు తో కలిసి జిల్లాలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు, వీఆర్ఓలు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జనవరి 2వ తేదీ నుండి బీహెచ్పీ పాస్‌బుక్‌లను జారీ చేయాలని ఆదేశించారు. పాస్‌బుక్‌లను సరైన రసీదుతో నేరుగా పట్టాదారులకు పంపిణీ చేయాలన్నారు, మ్యుటేషన్లు, పెండింగ్‌లో ఉన్న సేవలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అందరినీ ఆదేశించారు.

# తిరుపతి జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేఎస్సీ వి నాయుడు

ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా ప్రజలకు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో మీరు మీ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రైతులు పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కొత్త సంవత్సరంలో అభివృద్ధి చెందాలని కోరారు.

# జనవరి 2 నుంచి పాసుపుస్తకాల పంపిణీ

ప్రజాభూమిప్రతినిధి - నగరి

నూతన పట్టాదారు పాసుపుస్తకాలను జనవరి 2వ తేదీ నుంచి పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ రవికమార్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేదీన ఓజీ కుప్పం, దామరపాకం గ్రామాల్లోను, 3వ తేదీన బుగ్గ అగ్రహారం తెరణి గ్రామాల్లోను, 5వ తేదీన నెత్తం కండ్రిగ, మేళపట్టు గ్రామాల్లోను పాసుపుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు.

# నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు:



నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ప్రారంభించారు.బుధవారం ఏర్పేడు మండలం, గుడిమల్లం గ్రామంలోని పరశురామేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో సెర్ప్ ఆద్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘం సభ్యురాలు ఏర్పాటు చేసిన నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కాఫీ కేంద్రం నిర్వహణ తీరుపై సంఘ సభ్యురాలతో ఆరా తీశారు. అనంతరం అక్కడ ఉన్న సభ్యులతో కలిసి కాఫీని రుచి చూశారు. దేవాలయానికి సమీపంగా నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ దేవాలయాన్ని దర్శించడానికి వస్తున్న యాత్రికులకు, భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.అశీనతరం డి ఆర్ డి ఏ , పిడి శోభన్ బాబు జిల్లా కలెక్టర్ కు వివరిస్తూగుడిమల్లం గ్రామం గాయత్రి సంఘ సభ్యురాలు అయిన డి.శశికళకు ఎస్ ఈ ఆర్ పి - డి ఆర్ డి ఏ ద్వారా పి ఎం ఈ జి పి రుణం క్రింద మొత్తం రూ.9 లక్షలను ఎస్ జి బి బ్యాంకు పాపానాయుడు పేట బ్రాంచ్ వారు మంజూరు చేశారన్నారు. ఈ బ్యాంక్ రుణం నుండి రూ.5.90 లక్షలతో నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాకలెక్టర్ కి వివరించారు.

# అటల్ స్మృతి సమ్మేళన్ లో... డాక్టర్ చంద్రప్ప

ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్





మాజీ ప్రధాని భారతరత్న శ్రీఅటల్ బిహారీ వాజపేయి అటల్ స్మృతి సదస్సును తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ స్థాయి సమావేశం ఓ ప్రైవేట్ కళాశాల నందు నిర్వహించినారు. ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మునిసుబ్రమణ్యం , బిజెపి సీనియర్ నాయకులు మోహన్ బాబు వారితోపాటు అటల్ స్మృతి సదస్సుకు ముఖ్య ఉపన్యాసకులుగా తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పాల్గొన్నారు.ఈ సదస్సులో ప్రధాన అంశాలుగా అటల్ బిహారీ వ్యక్తిత్వం మరియు సైదాంతిక ప్రయాణం, దేశ నిర్మాణంలో అటల్ బిహారి పాత్ర అటల్ జి యొక్క సుపరిపాలన మరియు నరేంద్ర మోడీ జీ యొక్క వికసిత్ భారత్ సంకల్పం అంశాలపై మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్లు పంపిణీలో - నెల్లిపూడి టీడీపీ ఇంచార్జి హరీష్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండలలోని నెల్లిపూడి పంచాయతీ పరిధిలో నీ గ్రామాలలో బుధవారం నెల్లిపూడి టిడిపి ఇంచార్జ్ కల్లూరు హరీష్ నాయుడు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పంపిణీ చేసే సామాజిక పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ పంచాయతీ పరిధిలో అర్హత కలిగి పింఛన్లు అందని వారి జాబితా సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శి కి హరీష్ నాయుడు సూచించారు. ప్రభుత్వం ఒక్కరోజు ముందుగా పెన్షన్ అందించాలని లక్ష్యంతో చేపట్టిన ముందస్తు పెన్షన్ పంపిణీకార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ, లబ్ధిదారులందరికీ డిసెంబర్ 31నే పెన్షన్ ఇవ్వాలని సూచించారు.

# గంజాయి స్వాధీనం - నిందితుడి అరెస్ట్ సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళిని

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



సత్యవేడు పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చేపట్టిన చర్యల్లో భాగంగా, సుమారు 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఒక నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది. సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు నాగలాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. సునీల్, సత్యవేడు పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్‌గా ఈ దాడుల్లో పాల్గొన్నారు. సత్యవేడు మండలం, ఉలవచేను గ్రామంకు చెందిన నిందితుడు మహేష్ బాబును డిసెంబర్ 31వ తేదీన మధ్యాహ్నం సుమారు 12:30 గంటలకు, సత్యవేడు-ఉలవచేను రహదారిలోని తెలుగు గంగ కాలువ బ్రిడ్జి వద్ద, ఉలవచేను గ్రామం వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 2 ఎస్త్రల గంజాయిని, ఒక మోటారు సైకిల్ ను చట్ట ప్రకారం స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో ఇంకా అరెస్ట్ చేయ వలసిన వ్యక్తులు ఇంకా ఉన్నారని, త్వరలోనే వారిని కూడా పట్టుకొంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి తెలిపారు.ఈ విషయంగా సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి స్పందిస్తూ ఎవరైనా సరే సత్యవేడు మండల పరిధిలో శాంతి భద్రతలకు భంగం కలిగించిన, అసాంఘిక కార్య కళాపాలకి పాల్పడిన ఉపేక్షించేది లేదని, వారిపై చట్ట రీత్యా గట్టి చర్యలు తీసుకొని వారిలో మార్పు తీసుకొస్తామని తెలుపుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు మత్తు పదార్థాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

ప్రజాభూమి


# తిరుపతి జిల్లాలో కలిసిన రైల్వే కోడూరు

- రైల్వే కోడూరును తిరుపతి జిల్లాలో కలపడంతో రైల్వే కోడూరు ప్రజలు సంతోషంగా ఉన్నారు.
- ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: రైల్వే కోడూరు ఏం.ఎల్. ఏ ఆరవ శ్రీధర్
- మరింత వేగవంతంగా, ప్రజలకు సులభంగా సేవలు అందించేలా అధికారులు పని చేయాలి
- ఈ-ఆఫీస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



జిల్లా పునర్విభజన అనంతరం పరిపాలన వ్యవస్థ మరింత వేగవంతంగా, ప్రజలకు సులభంగా సేవలు అందించేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం తిరుపతి జిల్లాలో కలిసిన రైల్వే కోడూరు నియోజకవర్గం, కోడూరు తహసీల్దారు కార్యాలయాన్ని ఎంఎల్ఏ అరవ శ్రీధర్ తో కలిసి సందర్శించారు. మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొనెదల పవన్ కళ్యాణ్ సూచనలు, ఆదేశాలు మరియు ప్రజల ఆకాంక్ష మేరకు అన్నమయ్య జిల్లా (రాయచోటి) నుంచి రైల్వే కోడూరుని తిరుపతి జిల్లాలో కలపడంతో రైల్వే కోడూరు ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు.ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనల మేరకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు డిప్యూటీ సీఎం కమిటీ వేసి ఆ కమిటీ ప్రకారమే మన రైల్వే కోడూరుని తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా మొట్టమొదటిసారిగా ఈరోజు–తిరుపతి జిల్లా కలెక్టర్ ఇక్కడికి వచ్చారన్నారు. రైల్వే కోడూరులో డెవలప్మెంట్ చేయవలసిన అంశాలను జిల్లా కలెక్టర్ తో చర్చించిరైల్వే కోడూరుని డెవలప్మెంట్ దిశగా తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంతకు మన రైల్వే కోడూరుని జత చేసినందుకు సీఎం, డిప్యూటీ సీఎం లకు మరొకసారి పాదాభి వందనం చేసుకుంటునాన్నని కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనను పూర్తి చేసి ఈ రోజు నుంచి రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పూర్తిగా ఐదు మండలాలు తిరుపతి జిల్లాలో కలపడం జరిగిందని ఈ మేరకు నిన్న రాత్రి ప్రభుత్వం గెజెట్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు అనుగుణంగానే ఈ నియోజక వర్గంలో సుమారుగా ఉన్న 76 సచివాలయాలలో ఉన్న అధికారులకు , ఇతర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు జిల్లా పేరును తిరుపతిగా మార్చాలని అలాగే ఈ మండలాలు తిరుపతి డివిజన్ క్రిందకు వస్తాయని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. పరిపాలన పరంగా వీటికి సంబంధించిన రికార్డులను తిరుపతి జిల్లాలోని సంబంధి శాఖల అధికారులకు అప్పగించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ రోజు నుంచే పూర్తిగా మొత్తం యంత్రాంగం కూడా రైల్వే కోడూరుకు సంబంధించి పనులు స్టార్ట్ చేసే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత ఈ ఐదు మండలాలు కూడా తిరుపతి జిల్లాకు రావటం,అదేవిధంగా ఎమ్మెల్యే గారు చెప్పినట్టు ఎన్నో సంవత్సరాల ప్రజల ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు ఈ నియోజకవర్గం అంతా తిరుపతి జిల్లాకు రావడం ప్రజలందరూ కూడా ఇక్కడ చాలా సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. నూతనంగా ఈ మండలాలు తిరుపతిలో కలవడంతో పరిపాలన పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇక్కడి శాసన సభ్యులతో,అధికారులతో ,ప్రజాప్రతినిధులతో సమన్వయ పరుచుకుంటూ సమస్యలు లేకుండా ఉండేందుకు అధికారులకు సూచించామన్నారు.అలాగే నియోజకవర్గంలోనీ సమస్యలపై శాసన సభ్యులతో చర్చించడం జరిగిందని, ఇక్కడ ఉన్నటువంటి వ్యవసాయ సమస్యలు, ఇతర సమస్యలు చేయలవలసిన అభివృద్ధి పనులపై తెలుసుకోవడం జరిగిందన్నారు. రేణిగుంట – కడప నేషనల్ హైవేకు సంబంధించి ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చిందని వచ్చే రెండు మూడు నెలల్లోనే ఆ పనులు కూడా స్టార్ట్ చేసుకోబోతున్నామన్నారు. ఈ పనులు పూర్తయితే తిరుపతి జిల్లాకి ఇంకా ట్రావెల్ టైం కూడా తగ్గబోతుందన్నారు. తిరుపతి జిల్లాలో ఇప్పటికే సుమారుగా 38 ఫారెస్ట్ కవరై ఉందని ఈ నియోజకవర్గం చేరటంతోటి తిరుపతి జిల్లా ఫారెస్ట్ కవర్ సుమారుగా 40 దాటుతుందని దీనితో రాష్ట్రంలో స్టేట్ రెండవ హైయెస్ట్ ఫారెస్ట్ కవర్ జిల్లాగా ఉంటుందన్నారు. కానీ దానితో పాటు వచ్చే సమస్యలు కూడా మనకు ఉన్నాయనీ వాటన్నిటినీ కూడా మనము అతి త్వరలోనే పరిష్కారం చేసుకుంటామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రైల్వే కోడూరు లో వెనకబడిన మండలాలు అయిన పెనగలూరు, చిట్వేల్, పుల్లంపేట ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు లలో ఉన్న సమస్యలన్నీ ముందున్న అధికారులు, శాసన సభ్యులతో సుదీర్ఘంగా కూడా చర్చించడం జరిగిందిని, ఇక్కడ ఉన్న భూ సమస్యలు అటవీ సమస్యలు, రోడ్డు సమస్యలు, పంచాయతీ సమస్యలు అతి త్వరలో పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాసనసభ్యులు, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి సమపాళ్లలో చేసేవిధంగా కూడా చర్యలు తీసుకుంటామని మరొకసారి మీడియా మిత్రుల ద్వారా అందరికీ జిల్లా ప్రజలందరికీ తెలియజేస్తున్నానన్నారు. అందరి ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాల బౌండరీలు మాత్రమే మారాయని, ప్రభుత్వ పరిపాలనా విధానం, ముఖ్యమంత్రి గారి ఆలోచనలు, ఉప ముఖ్యమంత్రి గారి మార్గదర్శకాలు యథాతథంగా కొనసాగుతాయన్నారు.జిల్లాల పునర్విభజన వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు దగ్గరగా, వేగంగా పరిపాలన అందించడమేనని పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే సంబంధిత మండల, డివిజన్, కలెక్టరేట్ కార్యాలయాలకు తరలించి, అవసరమైన చర్యలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇతర జిల్లాల నుంచి ఫైళ్లు రావడానికి ఎదురుచూడకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ–ఆఫీస్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అనవసర ప్రయాణాలు తగ్గించుకుని సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ–ఆఫీస్‌లో పని ప్రారంభించారని గుర్తు చేశారు. అన్ని ప్రభుత్వ భవనాల్లో జిల్లా పేరు మార్పును వెంటనే చేపట్టి, ప్రజలకు కొత్త పరిపాలనా వ్యవస్థ స్పష్టంగా తెలియజేయాలన్నారు.అత్యవసర సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారం చేస్తామని తెలిపారు. జిల్లా పునర్విభజన వల్ల ప్రజలకు పరిపాలన మరింత సులభమైందని పనితీరుతో నిరూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అందరూ సమిష్టిగా పనిచేస్తే ప్రజలు సంతోషంగా ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.అధికారులందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారం రోజులలోపే పరిపాలన పూర్తిగా గాడిలో పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, రైల్వే కోడూరు మండల కేంద్ర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా చక్రస్నానం

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు



తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో ద్వాదశి సందర్భంగా చక్రస్నానం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ద్వాదశి నాడు ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పులివర్తి సుధా రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పుష్కరిణి లో శ్రీ భూదేవి, శ్రీదేవి సమేతంగా శ్రీ పద్మావతి అమ్మవారికి స్వప్న తిరుమంజనం శాస్త్రక్తంగా, ఘనంగా నిర్వహించారు.నిఈ కార్యక్రమాన్ని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఆలయం భక్తుల నామస్మరణతో, మంగళవాద్యాల నాదాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## తిరుచానూరులో నూతన సంవత్సరానికి ముందస్తు పెన్షన్ల పంపిణీ

### లబ్ధిదారుల ఇంటివద్దే సేవలు

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి రూరల్ (తిరుచానూరు)



తిరుపతి రూరల్ మండలంలోని తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలో 2025, డిసెంబర్ 31 వ తేదీ బుధవారం ఉదయం 6.30 గంటలకు యన్ టి ఆర్ భరోస సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ నాయకుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. తిరుచానూరు టిడిపి అధ్యక్షులు కిషోర్, చిత్తూరు పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ హరే రామ్, జనరల్ సెక్రటరీ సాయి నేతృత్వంలో, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు, పార్టీ నాయకులు స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి బాధ్యతగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి అధ్యక్షులు కిషోర్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటివద్దకే వెళ్లి పంపిణీ చేయడమంటే పేదలు, వృద్ధులు, వికలాంగుల పట్ల నిజమైన సేవ. ఇలాంటి పనులు తెలుగుదేశం పార్టీకే సాధ్యం. ఈ సేవలో పాలుపంచుకోవడం నాకు ఆనందంగా ఉంది” అని తెలిపారు. అలాగే పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ హరే రామ్, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలుస్తూ, నిజమైన సంక్షేమ పాలన అందిస్తోంది. రాష్ట్ర ప్రజలంతా కూటమి వైపే ఉన్నారు. పేదల పన నిలుస్తున్న చంద్రబాబు నాయుడు , చంద్రగిరి ఎమ్మెల్యే నాని కి ప్రజలు ఆశీర్వాదాలు అందిస్తున్నారు అని తెలిపారు .

## నూతన సంవత్సరం ప్రజలు ఆనందం గా జరుపుకోవాలి

### సత్యవేడు వైసీపీ సమన్వయ కర్త నూకతోటి రాజేష్

ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెంనినిసత్యవేడు



సమన్యాయ కర్త నూకతోటి రాజేష్ నూతన సంవత్సరం–2026 సందర్భంగా సత్యవేడు ప్రజలు వైస్సార్సీపీ నాయకులు ఈ నూతన సంవత్సర వేడుకలు బాధ్యత తో శాంతి యుతంగా జరుపుకోవాలి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్ధిష్ట సమయంలో హొటళ్లు, మద్యం షాపులు, బార్లు, వివిధ షాపులు మూసివేసి జిల్లా వ్యాప్తంగా డి జే లు/ లౌడ్ స్పీకర్లతో శబ్దకాలుష్యం మరియు అశ్లీల నృత్యాలు నిషేధం. విధించిన కారణంగా ప్రజలు ప్రశాంత వాతావరణం లో నిర్థిష్ట సమయానికి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని ఆయన తెలియజేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి నూతన సంవత్సరం రోజు అనేది ప్రతి కుటుంబానికి పండుగలా ఉండాలి అని ఈ నూతన సంవత్సరం మీకు మీ కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలతో గడవాలని నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం నూతన ఆశయాలతో ప్రజాసేవకు అంకితమవుదాం

### పార్టీ బలోపేతంకు కృషి చేద్దాం

### మాజీమంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెంనినిమాజీ



ఆంధ్ర ప్రదేశ్ దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ వైయస్సార్సీపి రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి బొప్పన తిలక్ బాబు మాజి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, సత్యవేడు వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ వైఎస్ఆర్సిపి స్టేట్ సెక్రెటరీ బీరేంద్ర వర్మ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు ముందుస్తు గా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు నూతన సంవత్సరం నూతన ఆశయాలతో ప్రజాసేవకు అంకితమవుదామని సమష్టిగా పార్టీ బలోపేతంకు కృషి చేద్దామని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంబురూ సర్పంచ్ సాయిరెడ్డి,శివ యాదవ్ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి,కాంభాకం సర్పంచ్ దీప నరేంద్ర, సాక్షి ఎలక్ట్రానిక్ మీడియా రమేష్ వైసిపి నాయకులు లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకలు తగిన జాగ్రత్తలు తీసుకుని సంతోషంగా నిర్వహించుకోండి- వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున్

ప్రజాభూమి ప్రతినిధి వరదయ్యపాలెం



పోలీసులు తెలియజేసే సూచనలు, నిబంధనలు ప్రకారం, బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం, మద్యం తాగి వాహనాలు నడపడం నిషేధం అని నూతన సంవత్సర వేడుకల లో శృతి మించితే కఠిన చర్యలు తీసుకుంటామని వరదయ్య పాలెం ఎస్సై మల్లికార్జున్ హెచ్చరిక చేసారు. డ్రంకన్ డ్రైవ్ పై అంతటా స్పెషల్ డ్రైవ్ జరుగుతుంది అని అకతాయి/పోకిరి చేష్టలు, ఇతరులను ఇబ్బంది పెట్టే ప్రవర్తనలకు తగిన చర్యలుంటాయి ఆయన తెలిపారు. నూతన సంవత్సరంలో అడుగుపెట్టే వేళ విన్యాసాల పేరుతో ప్రమాదాలు జరిగి తల్లిదండ్రులకు విషాదం మిగల్చవద్దని సూచించారు.నిఆంగ్ల నూతన సంవత్సరం– 2026 వేడుకలను నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై మల్లికార్జున్ యువతకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డిసెంబర్ 31రాత్రి మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం మత్తులో అల్లర్లు, న్యూసెన్స్ చేసే మరియు ఏవైనా గొడవలు ఘర్షణలు ఈవ్ టీజ్ చేయడం లాంటి ఘటనలను నియంత్రించేందుకు నిఘా వేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకల కార్యక్రమాలు రాత్రి 12:00 గంటలోపు ముగించాలి రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించవద్దునిమహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం. బహిరంగ ప్రదేశాల్లో లేదా ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయబడతాయి అని ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలి అని మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు అని కోరారు. ఆంగ్ల నూతన సంవత్సరం – 2026 వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని మండల ప్రజలకు ఎస్సై మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు.

## పింఛను పంపిణీ – ఒక సామాజిక బాధ్యత!

### డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



నివృద్ధాప్యం, అనారోగ్యం, వైకల్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు భద్రత కల్పించడం కోసం ఉద్దేశించిన పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరూ భావించాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు బుదువారం స్థానిక 18 వ వార్డు పరిధిలోని పూసల వీధి నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్న లక్షలాది మంది లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్న చంద్రబాబు గారికి మరియు వారి ప్రభుత్వానికి పింఛను లబ్ధిదారులు ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకుపైగా పింఛన్లపై ఖర్చు పెట్టిందని, డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మందికి పింఛను ఇచ్చేందుకు రూ.2743 కోట్లు విడుదల చేసి, 1వ తేదీన పింఛను ఇవ్వాల్సి ఉన్నప్పటికీ... కొత్త ఏడాది సందర్భంగా ఒక రోజు ముందే 31వ తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పింఛన్ తీసుకునే ఏర్పాట్లు చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛను పంపిణీ కార్యక్రమం మాకు అత్యంత సంతృప్తిని కలిగించే సంక్షేమ కార్యక్రమం అని తెలియజేస్తున్నాము అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా,మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ బాషా, 52 వ బూత్ కన్వీనర్ గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు- కోలా ఆనంద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఘనంగా 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర కాలంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రజలందరూ కొత్త కొత్త ఆశలు, ఆనందాలతో, సుఖ సంతోషాలుతో ఆయురారోగ్యాలతో ఉండాలనీ కోలా ఆనంద్ కోరారు. ఈ నూతన సంవత్సరం 2026లో ఆటంకాలు తొలగిపోయి జీవితం అద్భుతంగా, ఆనందంగా ముందుకు సాగాలని అదేవదేవుణ్ణి ఆశీస్సులు ఎల్లవేళలా శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుతూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పేరుపేరునా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తెలియజేశారు.

ప్రజాభూమి

జనరల్ 11

గురువారం 01, జనవరి 2026

# ఉభయ గోదావరి జిల్లా ల సమాచార పౌర సంబంధాల శాఖ డిడి నాగార్జున పదవీ విరమణ

## వీడ్కోలు పలికిన ప్రభుత్వ ఉన్నతాధికారులు, మీడియా మిత్రులు



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

సమాచార పౌర సంబంధశాఖలో వివిధ హెూదాల్లో ప్రజలకు సమాచార సేవలు మీడియాకు సంక్షేమ కార్యక్రమాలు అందించే అవకాశం తనకు లభించిన అదృష్టమని వ ృత్తి పరంగా ఎనలేని సంత ృప్తి నిచ్చిందని ఆశాఖ విశ్రాంత డిప్యూటీ డైరక్టర్ డి.నాగార్జున తెలిపారు. బుధవారం పదవీ విరమణ చేసిన సమాచార పౌర సంబంధశాఖ డిప్యూటీ డైరక్టర్ (కాకినాడ) డి.నాగార్జున ను స్థానిక రామారావుపేటలోని జడ్పీ కళ్యాణ మండపం లో సమాచారశాఖ సిబ్బంది మీడియా ప్రతినిధులు జిల్లా అధికారులు బంధుమిత్రులు ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు పశుసంవర్ధక శాఖ జెడి క ృషా?రావు డిఈఓ పిల్లి రమేష్ సాంఘిక సంక్షేమ శాఖ జెడి శోభారాణి ఎల్డియం సిహెచ్ ఎస్వి ప్రసాద్ తూనికల కొలతలు డిసి జనార్ధనరావు, డ్వామ ఎపిడి ఎం.భానుప్రకాష్ పలువులు జిల్లా అధికారులు హాజరై పదవీ విరమణ చేసిన డిడి నాగార్జున చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మల్లిబాబు మాట్లాడుతూ సౌమ్యం స్నేహశీలతలకు మారుపేరుగా నిలిచి మీడియాకు జిల్లాయంత్రాంగానికి డిడి నాగార్జున తలలో నాల్కలా నిలిచి సమర్ధవంతమైన సేవలు అందించారన్నారు. తన అపార అనుభవం, అవగాహనల తో సమాజానికి సేవలు కొనసాగించాలని కోరారు. మీడియా ప్రతినిధులు టి.మధుసూధనరావు ఎస్.శివన్నారాయణరెడ్డి పిఎస్ఎం.క ృష?ంరాజు బిఎఎన్ వర్మ ఎంవి శివరామక ృష? బొడ్డు వెంకటరమణ తదితరులు ఆయన మీడియాకు అందించిన నిరుపమాన సేవలకు ధన్యవాదాలు తెలియజేశారు. తాను నిర్వహించిన పదవులను విలువలు నిబద్ధతలుతో సమర్ధవంతంగా నిర్వహించి వాటికి వన్నె తెచ్చారని తోటి అధికారులకు సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని ఆయన మిత్రులు ఆప్తులు కొనియాడారు. సమాచార శాఖ అధికారులు డిఐపిఆర్ఓ తూగోజిల్లా కె.లక్ష్మీనారాయణ ఎఈఐఈ సి.బాబూరావు డివిజనల్ పిఆర్ఓలు పి.రవి ఎంఎల్ఆచారి ఎవిసూపర్ వైజర్లు శ్రీనివాస నెహ్రూ జి.డి.రాజు జోన్–1,2 జిల్లాలలో పనిచేస్తున్న విశ్రాంత సమాచార శాఖ సిబ్బంది పదవీ విరమణ చేసిన డిడి నాగార్జునతో తమ అనుబంధాలను అందరితో పంచుకుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన డిడి నాగార్జున సమాచారశాఖ అధికారులు సిబ్బంది మీడియా ప్రతినిధులు జిల్లా అధికారులు బంధుమిత్రులు తనకు అందించిన ఆత్మీయ సత్కారానికి ధన్యవాదాలు తెలియజేసారు. అందరి సహాయసహకారాలతో సమాచార శాఖలో వివిధ భాద్యతలను సమర్ధవంతంగా నిర్వహించగలిగానని తెలియజేశారు. ప్రజలకు మీడియాకు సన్నిహితంగా సేవలు అందించే అవకాశం సమచారశాఖ ద్వారా తనకు లభించిందని ఉద్యోగ ప్రస్థానం మధుర జ్ఞాపకాలను నింపిందన్నారు. తనకు అండగా నిలిచి ప్రోత్సహించిన జిల్లా కలెక్టరు జిల్లా అధికారులు సమాచార శాఖ ఉన్నతాధికారులు సహచర సిబ్బంది, మీడియా మిత్రులు,అందరికీ ఆయన క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్.కె.బి.అహ్మద్ పీఆర్ఓ ఎస్.అజయ్ టైపిస్ట్ కె.భారతి జూనియర్ అసిస్టెంట్ ఆర్.ఎస్.కుమార్ రికార్డు అసిస్టెంట్ టి.వెంకటేశ్వరరావు ఫోటో గ్రాఫర్ సీహెచ్. నరేశ్ బాబు వీడియోగ్రాఫర్ ఐ.నాగార్జున ఇతర సిబ్బంది జె.సతీష్ బాబు కె.గోపి కె.లక్ష్మి డీ.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరు భేష్

- శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్టు పట్ల హర్షం
- పోలీసు అధికారులను సన్మానించిన కూటమి నేతలు



ప్రజాభూమిప్రతినిధి – రామచంద్రపురం

దక్షిణ కాశీగా పేరుగాంచిన ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ వెనుక ప్రాంగణంలోని శివలింగాన్ని ధ్వంసం చేసిన కేసులో గంటల వ్యవధిలోనే నిందితుడుని అరెస్టు చేసి, భక్తుల మనోభావాలు కాపాడారని కూటమి పార్టీ నేత మంత్రి సుభాష్ తండ్రి సత్యం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అయన కూటమి పార్టీ నాయకులు జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఇతర నాయకులతో డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి పోలీసు యంత్రాగం పనితీరును, చిత్తశుద్ధిని అభినందిస్తూ రామచంద్రపురం డి.ఎస్.పి రఘువీర్, సీఐ ఎం వెంకటనారాయణ, ఎస్ఐ నాగేశ్వరరావు, ద్రాక్షారామం ఎస్ఐ ఎం లక్ష్మణ్ ఇతర పోలీసులను సత్యం, చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో దుస్సాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ దురదృష్టకరమైన ఈ సంఘటన, సున్నితమైన అంశాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకుని గంటల వ్యవధిలోనే నిందితుడుని అరెస్ట్ చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ ఘటనతో తమకు, ప్రజలకు పోలీస్ యంత్రాంగంపై మరింత నమ్మకం పెరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. హిందువులకు అతి పవిత్రమైన ముక్కోటి ఏకాదశి రోజున శివలింగం ధ్వంసం చేయడంతో , ధార్మిక సంఘాలు, ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారని ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా చూడడంతోపాటు, నిందితుడిను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు ఉండవల్లి శివ, కవల నానాజీ, అంకం శ్రీనివాస్, కంచుమర్తి బాబురావు, గొల్లపల్లి క ృష?, సలాది నాయుడు, చిల్లి నాగేశ్వరరావు, ఊడుముడి బుజ్జి, గున్నం వినోద్, పలువురు పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ఏలేశ్వరంలో ఎస్ ఎఫ్ ఐ అవగాహన సదస్సు
- ఎస్ఎఫ్ఐ నాయకులు విపిన్ కుమార్, షన్మోహన్, యశ్వంత్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లో బుధవారం నాడు విద్యార్థులకు మద్యం మత్తు పదార్థాల పట్ల అవగాహన కార్యక్రమం ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఘనంగా నిర్వహించబడింది. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో యువత మరియు విద్యార్థి లోకం విచక్షణ కోల్పోయి వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు ఎస్.ఎఫ్.ఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా నాయకులు విపిన్ కుమార్ మాట్లాడుతూ అక్షరం ఆయుధంగా ఎదగాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చదువుపై ద ృష్టి సారించి, సమాజ మార్పులో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతామని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని చేతులు చాచి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎస్.ఎఫ్.ఐ నాయకులు విపిన్ కుమార్ కార్యకర్తలు షణ్ముఖ్ యశ్వంత్ పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి దిశగా కూటమి పాలనలో పవన్ లోకేష్ మార్క్: డాక్టర్ చప్పిడి




ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

సంక్షేమం అభివృద్ధి దిశగా కూటమిపాలన సాగుతుందని ఆంధ్ర రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని రాష్ట్ర శెట్టిబలిజ వెలోఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు పంచాయతీరాజ్ అభివ ృద్ధిలో పవన్ కళ్యాణ్ తనదైన రీతిలో విశేషంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి పనిచేస్తూ ఉన్నారని అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటి ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణ తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు నేనున్నాను అనే భరోసనిస్తూ ముందుకు సాగుతున్నారు .2025 సంవత్సరంలో ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 900 కోట్ల రూపాయలతో గుంతలు లేని రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ని తీర్చిదిద్దడం జరిగింది అలాగే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000 రూపాయలకు పెంచటం అలాగే ఏ రోజైతే నారా చంద్రబాబు నాయుడు మనకు మాట ఇచ్చారో అదే రోజు నుంచి మూడు నెలలు పెంచిన పెన్షన్ కలిపి మూడు వేలు రూపాయలు కలిపి ఇవ్వడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా సంవత్సరానికి 8 నుంచి 900 కోట్లు ఖర్చు చేసి స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు అన్నదాత పథకం ద్వారా రైతుకు 20,000 ఆర్థిక సహాయం ఇప్పటికే 13000 జమ చేయడం జరిగింది అలాగే యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకోవడం జరిగింది అలాగే అనేక పరిశ్రమలను తీసుకురావడం జరిగింది కొన్ని వేల కోట్ల రూపాయల పరిశ్రమల ఒప్పందము పోలవరం వచ్చే సంవత్సరం పూర్తి అయ్యేటట్టు పక్కా ప్రణాళిక అనేక పోర్టుల అభివ ృద్ధి అనేక పరిశ్రమల అభివ ృద్ధి ముఖ్యంగా అన్నమాట ప్రకారం టీచర్స్ 16000 టీచర్స్ పోస్టు భర్తీ చేయటం అలాగే ప్రస్తుతం మనమే కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇవ్వటం అలాగే మళ్లీ కానిస్టేబుల్ ఉద్యోగాలు ప్రకటన ఇవ్వటం ఇలా సంక్షేమము అభివ ృద్ధి రెండు సమబాలలో అభివ ృద్ధి చేస్తూ చంద్రబాబు నాయుడు గారు దీటైన కూటమి పాలన సాగిస్తూ ఒక వెజినరీ లీడర్ గా అయిన అవార్డ్స్ కూడా పొందడం జరిగింది అలాగే యోగా ఆంధ్రాలో కార్యక్రమంలో కార్యక్రమంలో జరిగింది ఈ విధంగా కూటమి పాలన 25 లో అనేక విధాలుగా ఆంధ్ర రాష్ట్రము ప్రగతి పథంలో నడుస్తూ స్వర్ణాంధ్ర ఆంధ్ర స్వరా?ంధ్రగా ముందుకు సాగుతూ చంద్రబాబు నాయుడు జనరంజక పాలన చేయటం జరుగుతుందన్నారు భవిష్యత్తులో రాష్ట్రం ఇంకా మరిన్ని ప్రగతి కార్యక్రమాలతో ముందుకు వెళ్లి కూటమికి ఇంకా మంచి పేరు వస్తుందని ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు కష్టపడి పని చేయాలని చేద్దామని డాక్టర్ వెంకటేశ్వరరావు కోరారు.

# రావులపాలెంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటు యత్నం.. పోలీసులు అడ్డుకట్ట

- పరిస్థితి సమీక్షించిన డీఎస్పీలు
- భారీ బందోబస్తు ఏర్పాటు



ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.

రావులపాలెం – కోనసీమ ముఖద్వారం రావులపాలెం పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వెదిరేశ్వరం రోడ్డులోని కోనసీమ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న మూడు రోడ్డుల జంక్షన్ వద్ద శ్రీక ృష?దేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కొందరు చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న రావులపాలెం టౌన్ సీఐ శేఖర్ బాబు తన సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పనులను నిలిపివేశారు. అనుమతి లేకుండా విగ్రహ ఏర్పాటు చేపట్టడంతో శాంతిభద్రతలకు భంగం కలగవచ్చని పోలీసులు భావించి చర్యలు తీసుకున్నారు. ఘటన స్థలాన్ని కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్, డీఎస్పీ శ్రీకర్ పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. స్థానిక పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని భావించిన అధికారులు ముందస్తు చర్యలుగా ఆ ప్రాంతంలో అదనపు పోలీస్ బలగాలను మోహరించి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా, స్థానిక నాయకులు విగ్రహ ఏర్పాటు కోసం ప్రయత్నించిన వర్గాల ప్రతినిధులు పోలీసు అధికారులతో చర్చలు జరుపుతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చట్టపరమైన విధానాల ప్రకారమే చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ పరిస్థితిని పూర్తిగా అదుపులో ఉంచామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. పరిస్థితుల ద ృష్టా అదనపు బలగాలను సైతం రప్పిస్తున్నట్లు తెలిపారు.

# సంఘటన స్థలాన్ని పరిశీలించిన దేవాలయ శాఖ కమిషనర్



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

ద్రాక్షారామ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగిన సంఘటన స్థలాన్ని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.ఈమేరకు బుధవారం ఆయన ద్రాక్షారామం చేరుకుని సప్తగోదావరి సమీపంలో గల శివలింగాన్ని దుండగులు ధ్వంసం చేసిన సంఘటన తెలిసిందే దీంతో కమీషనర్ ఇక్కడ జరిగిన సంఘటనపై సంబంధిత అధికారులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు.కమీషనర్ వెంట కాకినాడ ఉప కమిషనర్ డి ఎల్ వి రమేష్ బాబు , కోనసీమ అసిస్టెంట్ కమిషనర్ శవి. సత్యనారాయణ , తదితరులు ఉన్నారు ఈమేరకు విషయాన్ని ఆలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణ అధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని తెలియజేసారు.

# గిరిజన జిల్లా (రంపచోడవరం)పోలవరం ఏర్పాటు హర్షనీయం బిజెపి




ప్రజాభూమి ప్రతినిధి – చింతూరు

పోలవరం పేరుతో రంపచోడవరం కేంద్రంగా 12 మండలాలను పోలవరం జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల బిజెపి చింతూరు డివిజన్ కమిటీ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు బిజెపి ఎస్టీ మోర్చ రాష్ట్ర నాయకులు పాయం వెంకయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి మోదుగు పెరమయ్య, పార్టీ మాజీ మండల అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీమతి గంధం జయలక్ష్మి (సొసైటీ డైరెక్టర్), సీనియర్ నాయకులు కట్టం ముత్తయ్య తదితరులు చింతూరులో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి తమ ఆనందాన్ని,హర్షాన్ని వ్యక్తం చేశారు. బిజెపి జనసేన, తెలుగుదేశం ఆధ్వర్యంలో గత ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చారన్నారు. రాష్ట్రంలో పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు.పేదలకు ఇండ్ల కాలనీల నిర్మాణంతో పాటు కేంద్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో పశువులు, కోళ్లు, గేదెలను పేదలకు ఇస్తుందన్నారు. కొంతమంది తమ ఉనికి కోసం కూటమి ప్రభుత్వంపై నిందలు మోపటం మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమం బిజెపి యువ నాయకులు ముటా మల్లేష్, శ్యామల లక్ష్మణరావు, రాజకుమార్,శ్యామల జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర దర్యాప్తు చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలి

## ఆర్డీవో అఖిలకు వినతిపత్రం అందజేసిన వైసీపీ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

ద్రాక్షారామంలో శివలింగాన్ని ధ్వంసం చేసిన సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని పలువురు వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.ఈమేరకు బుధవారం రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన పంచారామ క్షేత్రాలలో ఒకటైన ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత శ్రీభీమేశ్వర స్వామి వారి ఆలయం వెనుక భాగంలో, ఉత్తర దిశగా సప్త గోదావరి నది తీరంలో ఉన్న అతి పురాతన కపిలేశ్వర ఘట్టంలో ప్రతిషి‘తమైన శివలింగాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిందని,ఈ ఘటన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్యగా మారిందని పేర్కొన్నారు .అంతేకాకుండా, ఈ ఘటన అనంతరం ఆగమశాస్త్ర నియమ నిబంధనలు పాటించకుండా హడావుడిగా సాయంత్రంలోగానే మరో శివలింగాన్ని ప్రతిషి‘ంచడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు .కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో పలు ప్రజా వ్యతిరేక విధానాలను వీరు తప్పుపట్టారు.ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాని ఈసందర్భంగా డిమాండ్ చేశారు.కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి ,మాజీ దేవాదాయ శాఖ మంత్రి మల్లాది విషు? , రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తులు, రామచంద్రపురం నియోజవర్గం ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొని, ఈ ఘటనపై తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థిని ఇంద్రాణికి ప్రథమ స్థానం



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

ఇటీవల శ్రీ సత్యసాయి సేవా సంస్థలఏపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలలో అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థిని ఇంద్రాణి ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కరాటం మనోహర్ తెలిపారు. ట్రాన్స్ఫార్మ్ యువర్ సెల్ఫ్. ట్రాన్స్ఫార్మ్ ది వరల్డ్ అనే అంశంపై వ్యాసం పోటీలలో ప్రథమ స్థానం సాధించి. శ్రీ సత్యసాయి అష్టద సేవ కేంద్రంలో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతులమీదుగా బహుమతి అందుకున్నట్లు ప్రిన్సిపల్ కే మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంద్రాణిని కళాశాల యాజమాన్యం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె.వి.ఆర్ నరసింహారావు. చైర్మన్ ఎం విజయలక్ష్మి. వైస్ చైర్మన్ కరాటం ప్రవీణ్. వైస్ ప్రిన్సిపల్ వై వరప్రసాద్. అధ్యాపకులు బి శ్రీనివాస్. సిహెచ్. జాన్ పాల్, జి వెంకట్. కె దిలీప్ ఎం హేమా విజిత అభినందించారు.

# ఆంధ్ర గోవా కోకో బీచ్ లో సంక్రాంతి సంబరాలకు సన్నాహక సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సుర సేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ లో ఈ సంక్రాంతికి నిర్వహించు సంక్రాంతి సంబరాలకు సంబంధించి సన్నాహక సమావేశం బుధవారం సురసేన యానం బీచ్ ఆవరణలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ సూరసేనయానం సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ పండుగ గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి టూరిజం మంత్రి కందుల దుర్గేష్ కి, జిల్లా కలెక్టర్ కి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం సంక్రాంతి సంబరాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను శరవేగంగా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది ఈ సంబరాలలో పాల్గొంటారు కాబట్టి వారికి తగిన ఏర్పాట్లు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఇన్ అండ్ అవుట్ రోడ్డు మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ , ఎస్పీ రాహుల్ మీనా , ఆర్డీవో మాధవి , ఆర్డిఓ మాధవి లత అన్ని శాఖల జిల్లా అధికారులు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు , ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు , %ణఎఎం% చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి , లంకే భీమరాజు , పెచ్చెట్టి విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి , చొల్లంగి సాయిబాబు , పల్లచోళ్ళ పద్మనాభం , బొర్రా వెంకటేశ్వరరావు , అయితాబత్తుల రాజశేఖర్ , దున్నాల దుర్గా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
2026 HAPPY NEW YEAR
జనరల్
గురువారం, జనవరి 01, 2026


# అంగ రంగ వైభవంగా శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పులివెందుల వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ లు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం అత్యంత ఘనంగా వైభవంగా కమనీయంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం స్థానిక శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం లో భాగంగా రెండవ భాగం రెండవ రోజు కూడా భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్తర ద్వా రం ద్వారా శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టిడిపి నాయ కులు బొజ్జ



ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆరవేటి నారాయణ రెడ్డి దంపతులు పాల్గొనగా ఈ





మైసూరా రెడ్డి, తాళ్లపల్లె వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఈరోజు ఉదయం ఉత్తర ద్వారం ద్వారా శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు . పులివెందు ల పట్టణ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ తదితరులు కూడా

వీరికి ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కె.వి.రమణలు స్వాగతం పలికి తీర్థప్రసా దాలు అందజేశారు. కనుల పండుగగా శ్రీ రంగానికి కళ్యాణం పులివెం దుల శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. వైసిపి నాయకులు మిట్ట కరుణాకర్ దంపతులు,

వివాహ వేడుకలను అర్చకులు ప్రవీణ్ స్వామి, కృష్ణరాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మేడం దినేష్ గుప్తా , చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఈ ఒ కేవిరమణ, మేడం దినేష్ కుమార్ తదితరుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అనంతరం

స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిం చారు .ఈ కార్యక్రమానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో చల్లా వంశీయులు నారాయణస్వా మి, చల్లా చంద్రశేఖర్ నాయుడు, శ్రీ రంగనాథ ఆలయ ట్రస్ట్ సీఈవో అల్లం రంగనాయకులు రాయల్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివా సులు, మాజీ కౌన్సిలర్ పిలగాని రామనాథ , ఉజ్వల్ రెడ్డి ఆలయ కార్య వర్గ సభ్యులు మాధవాచారి, దశరథ రామిరెడ్డి, బతన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ ఎంఈఓకు ఘనసన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం మండల విద్యాధికారి- 2 వై .ప్రసన్న లక్ష్మి పదవీ విరమణ పొందిన సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 36 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉపాధ్యాయురాలుగా సేవలందించారని కొనియాడారు. వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శనం చేశారని తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధతకు ఒక నిదర్శనంగా పనిచేశారని ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య హైస్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సరం వేడుకలు

- పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్‌లో ముందస్తు నూతన సంవత్సరం – 2026 వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నూతన సంవత్సర పాటలకు అందమైన నృత్యాలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా అనవసరమైన ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ రైడింగ్, ఫైర్ క్రాకర్స్, రాత్రి వేళ బయట తిరగడం వంటి విషయాల్లో అత్యంత జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. విద్యార్థులు తల్లిదండ్రుల మాట వినాలని, సురక్షితంగా మరియు క్రమశిక్షణతో కొత్త సంవత్సరాన్ని జరుపుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అలాగే, కొత్త సంవత్సరం విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పులు తీసుకురావాలని, చదువు, క్రమశిక్షణ, మంచి




అలవాట్లతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సమృద్ధి తీసుకురావాలి

- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజానీకానికి జనసేన పార్టీ సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజల ఆశయాల ను నెరవేర్చే విధంగా పాలన సాగాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, రైతుల శ్రేయస్సు కోసం అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ దాసరి రవిశంకర్ ఈ సందర్భంగా తెలిపారు. 2026 సంవత్సరం రాష్ట్రానికి సానుకూల మార్పులు తీసుకురావాలని, ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి

- డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి




ప్రజాభూమి, వేంపల్లె



స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో సహాయ సంఘాల సభ్యులకు రూ. 10.54 కోట్లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు మహిళా సాధికారత లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిని సహాయ సంఘాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిజీబి ప్రాంతీయ మేనేజర్ శ్రీనివాస ప్రసాద్, వేంపల్లె ఏపిజీబి మేనేజర్ పురుషోత్తంరెడ్డి, వెలుగు ఏపిఎం వెంకటేశ్వర రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## 'పురం' చెరువులకు కృష్ణా జలాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న చెరువులకు కృష్ణా జలాలు చేరుతున్నాయి. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిర బ్రాంచ్ కెనాల్ మీదుగా కృష్ణా జలాలు తరలిపోతున్నాయి. దీనిపై స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వెంటనే అధికారులతో చర్చించి పురం చెరువులకు నీళ్లు అందే విధంగా చూడాలని ఆదేశించారు. దీంతో హిందూపురం రూరల్ మండలం పరిధిలో ఉన్న కొటిపి చెరువు రెండు ప్రాంతాల నుంచి కాలువల ద్వారా కృష్ణా జలాలను మళ్ళించారు. దీంతో చెరువు నిండి మరువ పారుతోంది. ఈ చెరువుతోపాటు కిరికెర, బేవినహళ్లి గ్రామాల చేయడంతోపాటు పట్టణ సమీపంలో ఉన్న సూగూరు చెరువుకు నీళ్లు అందుతున్నాయి. ఈ విషయంపై ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలు వివరిస్తూ, హిందూపురం రూరల్ మండలం తో పాటు లేపాక్షి మండల పరిధిలో అన్ని గ్రామాల చెరువులకు కృష్ణా జలాలను తరలించడానికి కోసం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు వివరించారు. ఫిబ్రవరి వరకు హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలు వస్తాయని. ఈ రెండు మాసాలలో 36 చెరువులలో కృష్ణా జలాలను నింపడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆయా చెరువుల కింద ఉన్న భూములన్నీ సాగులోకి తీసుకురావడానికి వ్యవసాయ అధికారులతో సహా ఇప్పటికే చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా బాలకృష్ణ ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

## ముదిగుబ్బలో ఎస్టీయూ 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

### ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేసే సమాచారం : ఎంఈఓ రమణప్ప
### విద్యారంగానికి దిక్సూచి ఎస్టియు డైరీ - హరి ప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ముదిగుబ్బ
ముదిగుబ్బ మండల విద్యాధికారి కార్యాలయం ఆవరణలో రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రూపొందించిన 2026 డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓ రమణప్ప బుధవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు అవసరమైన జీవోలు, సేవా నిబంధనలు, విద్యారంగానికి సంబంధించిన కీలక అంశాలతో రూపొందించిన ఈ డైరీ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్టీయూ డైరీ ఉపాధ్యాయ లోకానికి దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకునేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.




ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమానికి ఎస్టీయూ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.అదేవిధంగా పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలను నూతన సంవత్సర కానుకగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడతలవారీగా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ ఈశ్వరయ్య, ఎస్టీయూ మండల అధ్యక్షులు నారాయణస్వామి, సీనియర్ నాయకులు సురేంద్ర, రాజు, కేశప్ప, సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి
జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కొత్త ఏడాదికి స్వాగతం పలకాలన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆ వెలుగులు ఏడాదంతా ఉండాలని కోరుకున్నారు. నూతన సంవత్సరంలోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు. జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య గమనిక నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట వరకు మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. జిల్లా కలెక్టర్ ను కలవడానికి వచ్చేవారు ఎలాంటి బొకేలు, డ్రై ఫ్రూట్స్, శాలువాలు, కేకులు తీసుకురాకూడదని తెలిపారు. ఏవైనా తీసుకురావాలి అనుకున్నవారు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ తీసుకురావచ్చు. ఈ విషయాన్ని అందరు అధికారులు గమనించవలసిందిగా మనవి.

## బాల్యవివాహాల్ని అరికట్టడం అందరి బాధ్యత

-ప్రతి పౌరునికీ న్యాయ పరిజ్ఞానం అవసరం
-డిగ్రీ కళాశాలలో న్యాయ సేవా సదస్సు




ప్రజాభూమి, హిందూపురం టౌన్
బాల్య వివాహాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి, న్యాయవాదులు మురళి, సందీప్ పేర్కొన్నారు. స్థానిక ఎన్.ఎస్. పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించారు. ప్రతి పౌరుడు తన హక్కులను బాధ్యతలను గుర్తించి సమాజహితం కోసం పనిచేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్యులకు న్యాయ సేవలు అవసరమైనప్పుడు, కనీస న్యాయ సలహా ఇచ్చే పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేని బాధితులకు, కోర్టుల నుండి ఉచిత న్యాయం పొందే అవకాశాన్ని అవగాహనని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేసులు, అధ్యాపకులు ఎల్.ఆర్. రమేష్, డా. సరస్వతి, డా. రవినాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు, పారా లీగల్ వాలంటీర్లు మాళప్ప, రాజా, చంద్రకాంత్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి సంక్షేమ పాలనే శ్రీరామరక్ష

- పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ భరోసా
- టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
మండలం లోని అమ్మగారి పల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీని కూటమి నాయకులు, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ భరోసా అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి సంక్షేమ పాలనే శ్రీరామరక్ష అని ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని, ఒక పక్క అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగుతుందని, అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, సీనియర్ నాయకులు బాలస్వామి రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామ వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, డక్కా రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

గురువారం 1, జనవరి 2026

## హిందూ దేవాలయాలపై దాడులు అరికట్టాలి

### -దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామ మాణిక్యం సమేతశ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వెనుక భాగంలో ఉన్న ఉత్తరం వైపున సప్త గోదావరి నది తీరంలో అతి పురాతమైన కపిలేశ్వర ఘట్టం లో శివలింగాన్ని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులుధ్వంసం చేసిన ఘటన యావత్ భారతదేశానికి చాలా దుర్ఘటన అని పాలూరి సత్యానందం వ్యాఖ్యానించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ద్రాక్షారా మాలో అపచారం జరిగిందని ముక్కోటి ఏకాదశినాడే శివలింగాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.విగ్రహాల విధ్వంసం హుండీలలో డబ్బులను చోరీలు గురువుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తారు. మహా పర్వదిన ముక్కోటి ఏకాదశి నాడు శివలింగం ధ్వంసం చేయడం భాదాకరం విషయమని ఇలాంటి అపచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని పాలూరి సత్యానందం అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయ కోనేటి వద్ద శివలింగాన్ని ముక్కోటి ఏకాదశినాడు విధ్వంసం చేయడం ప్రతిఒక్క హిందువు ప్రశ్నించాలి దుండుగులు ఎవరైతే శివలింగాన్ని ధ్వంసం చేశారో వారిపై గట్టినిఘా ఏర్పరచి సీసీపుటేజులు ద్వారా దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని పాలూరి డిమాండ్ చేసారు.గతంలో హిందూ గుళ్లపై ఎన్నో విధ్వంసాలు జరిగాయి దోషులు ఎవరో తెలియదు.ఆకతాయిలు కాదు గాని కావాలనే మతోన్మాదులు చేసారా లేక శివలింగం ధ్వంసం చేసిన వారిని పట్టుకొని కఠినమైన చర్యలు ఉండేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొమ్మూరి నగేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఏపీడీ శ్రీనివాస విశ్వనాథ్



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆకస్మికంగా మరణించిన ఏలూరు డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయం సిబ్బంది కొమ్మూరి నగేష్ కుటుంబ సభ్యులను పూర్వపు ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి, రంపచోడవరం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డ్వామా తూతిక శ్రీనివాస విశ్వనాథ్ శైలజ దంపతులు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆఫీస్ సబర్డినేటుగా ఏలూరు డిఎల్పిఓ కార్యాలయంలో పనిచేస్తున్న నగేష్ గుండెపోటుతో ఈ నెల డిసెంబర్, 28 తేదీన మరణించిన సంగతి తెలిసిందే. నగేష్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. స్థానిక ఆర్ ఆర్ పేటలో నివాసం ఉంటున్న నగేష్ గృహానికి వెళ్లి నగేష్ మరణంతో దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చిన శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంటులో 29 సంవత్సరాలు విశేష సేవలందించిన నగేష్ చిన్న వయసులో తన 48వ ఏటా చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. నిబద్ధతతో, అంకిత భావంతో విధులు నిర్వహించిన నగేష్ మరణం పంచాయతీ రాజ్ డిపార్ట్మెంటుకు తీరని లోటని అన్నారు. ప్రభుత్వం అన్నీ విధాలా నగేష్ కుటుంబాన్ని ఆదుకుంటుందని శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ఏపీడీతో పంచాయతీ విశ్రాంతి కార్యదర్శి ఠాగూర్ ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు దూరం

### -మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనవరి 1వ తేదీన తాను అందుబాటులో ఉండబోనని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఒక ప్రకటన లో తెలిపారు.జనవరి 1న పాలకొల్లు కార్యాలయంలోనూ, అమరావతిలోని ఇరిగేషన్ కార్యాలయంలోనూ తాను ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకోనని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేయడానికి ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పార్టీ శ్రేణులు ఎవరూ రావద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల సందరరేగా కేకులు, బొకేలు, స్వీట్లు వంటి వాటిపై ఖర్చు చేసే సొమ్మును సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన సూచించారు.అదేవిధంగా పాలకొల్లు నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డుల్లో కొనసాగుతున్న ప్రజా అభివ ృద్ధి పనులకు ఆర్థికంగా సహకరించి, అభివ ృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి రామానాయుడు కోరారు. వ్యక్తిగత వేడుకలకంటే సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో పాల్గొనడమే నూతన సంవత్సరానికి నిజమైన అర్థాన్ని ఇస్తుందని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

### -నితిన్ కృష్ణ చేతుల మీదుగా దుప్పట్లు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరపల్లి



ఆగిరపల్లి మండలం చిన ఆగిరపల్లి, అమ్మవారి గూడెం గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులకు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసార థి తనయుడు, యువ నాయకుడు కొలుసు నితిన్ కృష్ణ స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. మండలంలో మొత్తం 9,549 మంది లబ్ధిదారులకు రూ.4వేలు, రూ.6వేలు, రూ.10వేలు, రూ.15వేలు చొప్పున పింఛన్లు పంపిణీ చేయగా, అదనంగా ట్రస్ట్ ద్వారా 217 మంది వ ృద్ధులకు ఒక్కొక్కరికి ఒక దుప్పటి, ఒక తలదిండు అందజేశారు.ఈ సం దర్భంగా నితిన్ కృష్ణ లబ్ధిదారుల ఆరోగ్య, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని అవస రమైన చోట అధికారులు చర్యలు తీసుకునేలా సూచించారు. గ్రామ ప్రజలు పెద్దఎత్తున హాజరై లబ్ధిదారులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. పింఛన్లు మరియు సహాయక చర్యలు తమకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని వ ృద్ధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి భార్గవి, మండల అధికారులు, సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నక్కన బోయిన వేణు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఏలూరు జిల్లా ఎస్పీ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఏలూరు జిల్లా ప్రజలందరికీ జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూతన సంవత్సర 2026 శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వేడుకల నిర్వహణపై జిల్లా ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఎస్పీ పలు కీలక సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటించాలి. అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చు కోవద్దు. శబ్ద కాలుష్యం మోటార్ సైకిళ్లకు సైలెన్సర్లు తొలగించి భీభత్సమైన శబ్దాలు చేస్తూ డ్రైవింగ్ చేయకూడదు. అధిక శబ్దాలు వచ్చేలా హారన్లు వాడినా, సైలెన్సర్లు మార్చినా అట్టి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.నూతన సంవత్సర వేళ మద్యం సేవించి వాహనాలు నడిపిన యెడల చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని తెలిపారు.

రోడ్లపై కేకులు కట్ చేస్తూ, ప్రజలకు మరియు రాకపోకలకు ఆటంకం కలిగించ కూడదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరం.ఎస్పీ హెచ్చరించారు. పండుగను ఆనందంగా జరుపుకోవాలి కానీ, ఎదుటి వారికి అసౌకర్యం కలిగించే హక్కు ఎవరికీ లేదు. అధిక శబ్దాలతో ప్రజలకు ఆటంకం కలిగించినా, వేగంగా వాహనాలు నడుపుతూ ఇతరులను భయభ్రాంతులకు గురి చేసినా చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి, సురక్షితమైన వాతావరణంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలి.మీ సంతోషం ఇతరులకు ఇబ్బంది కాకూడదు. బాధ్యతాయుతమైన పౌరులుగా పండుగను జరుపుకుందాం అని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రజలు ఆహ్లాదకరంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నుండి పెదవేగి సర్కిల్ పరిధిలోని పెదవేగి, దెందులూరు, పెదపాడు మండల ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీఐ సిహెచ్ రాజశేఖర్.ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా, శాంతియుత వాతావరణంలో సంబరాలు జరుపుకోవాలని తెలియజేశారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రత, శాంతి భద్రతలు పరిరక్షణ దృష్ట్యా కొన్ని నియమ నిబంధనలు పాటించవలసిందిగా తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కొన్ని సూచనలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో కేకులు కోయడం, ట్రాఫిక్ కి అంతరాయం కలిగించే విధంగా రోడ్లపై గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధించినట్లు వివరించారు.రోడ్లపై లేదా పబ్లిక్ ప్లేసెస్ లో బాణాసంచా కాల్చడం, అగ్ని ప్రమాదాలకు దారి తీసే చర్యలు చేయరాదన్నారు. డీజే లు పెట్టి అధిక శబ్దంతో, సౌండ్ పొల్యూషన్ కలిగించడం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్/సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం కఠినంగా నిబంధనలకు విరుద్ధం - డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయబడతాయన్నారు. సైలెన్సర్ తొలగించిన బైక్స్ నడపడం, రేసింగ్, స్టంట్స్ చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా వాహనాలు స్వాధీనం చేసుకునే అవకాశం ఉందన్నారు.రాత్రి వేళల్లో పబ్లిక్ ప్లేసెస్ లో అనుచిత ప్రవర్తన, అల్లర్లు, వేధింపులు జరిగిన పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సంక్షేమ పథకం పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నల్లూరి కృష్ణ మోహన్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో ఆయన పాల్గొని వృద్ధులకు, వితంతులకు బుధవారం పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివ ృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ రాజకీయ చరిత్రలో ఏ ప్రభుత్వం అందించినటువంటి సంక్షేమ పథకాలను రాష్ట్రంలో కూటం ప్రభుత్వం అందించడం అభినందనీయం అన్నారు. దేశంలో ఎన్నో రాష్ట్రాలకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్ర అభివ ృద్ధి, ప్రజా సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని చెప్పారు.

## చట్టాలను గౌరవిస్తూ, శాంతి భద్రతలతో నూతన సంవత్సర వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.



చట్టాలను గౌరవిస్తూ, శాంతి, భద్రతలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని స్థానిక ఎస్సై డి.దుర్గామహేశ్వరరావు తెలిపారు. నూతన సంవత్సరం (2026) సందర్భంగా బుధవారం రాత్రి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునే ప్రజలు శాంతి భద్రతలు కాపాడుతూ, చట్టాలను గౌరవిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని బుట్టాయగూడెం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. దుర్గామహేశ్వరరావు ప్రజలకు సూచించారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజలకు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. న్యూ ఇయర్ వేడుకలు రోడ్ల పై, కూడళ్ల యందు మరియు పబ్లిక్ ప్రదేశాలలో కాకుండా ఖాళీ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, .మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే అపరాధ రుసుము మరియు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అతివేగంగా వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్లు తీసి మోటార్ సైకిల్ నడపడం పూర్తిగా నిషేధం అని, అటువంటి వారిపై తప్పనిసరిగా కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై అసభ్య ప్రవర్తన, గొడవలు, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు చేయరాదని హెచ్చరించారు.అనుమతి లేకుండా డీజేలు, శబ్ద కాలుష్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించరాదని అన్నారు.మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పిల్లలు మరియు యువత రాత్రి వేళల్లో జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.ఈ సందర్భంలో జూదాలు, పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కటిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని తెలిపారున్యూ ఇయర్ వేడుకలను ఆనందంగా, సురక్షితంగా జరుపుకుంటూ పోలీసు శాఖకు సహకరించాలని ప్రజలను ఎస్సై దుర్గామహేశ్వరరావు కోరారు.

## క్రీడ-విద్యా ప్రోత్సాహానికి నితిన్ కృష్ణ సేవా కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ పార్లమెంటు సభ్యులు సర్గీయ కొలుసు పెద రెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50మంది క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేశారు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తనయుడు, నితిన్ సాయి కన్స్ట్రక్షన్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ యువనేత కొలుసు నితిన్ కృష్ణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నదన్నారు. తాతయ్య పేరుతో సేవా కార్యక్రమాలు కొనసాగించడం గర్వకారణమన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని 32 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 1,836మంది విద్యార్థులకు “లోకేష్ విద్యామృతం” పేరిట 100రోజులపాటు ప్రతిరోజూ సాయంత్రం పౌష్టికాహారం అందిస్తున్నామని, దీనివల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి ఉత్తమ ఫలితాలు వస్తాయని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి భార్గవి, మండల విద్యాధికారి ఆనందకుమార్, ప్రధానోపాధ్యాయులు పులి పుష్పలత, సర్పంచి లక్ష్మీ విక్టర్ బాబు, నక్కన బోయిన వేణు,పామర్తి నరసింహారావు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పార్థసారథి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



నూతన సంవత్సరం సందర్భంగా ఆగిరిపల్లి మండల ప్రజలందరికీ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతీ ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివ ృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలతో అందరూ సంతోషంగా జీవించాలని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు.

### కాకినాడ అపోలో హాస్పిటల్స్ లో

## అవయవ దానానికి మేడపాటి పద్మజ కుటుంబం అంగీకారం

- అవయవం తరలించిన హాస్పిటల్ వర్గాలు.
- కృతజ్ఞతలు తెలిపిన ఆసుపత్రి సిబ్బంది.

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ గ్రామానికి చెందిన మేడపాటి పద్మజ (44) ఆరోగ్యం సరిగాలేదని రావులపాలెం నందు వైద్య సేవలు పొందేందుకు కాకినాడ అపోలో ఆస్పత్రికి అత్యవసర పరిస్థితి లో రాగ ఆమెకి మెదడు నందు రక్త ప్రసరణ ఆగిపోవడంతో కాకినాడ అపోలో హాస్పిటల్స్ కు వారి కుటుంబ సభ్యులు తీసుకొని రావడం జరిగింది ఎమర్జెన్సీ నందు పరిశీలించి డాక్టర్ శివరామ గాంధీ న్యూరో ఫీజిషన్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్ పరిశీలించి సిటి స్కాన్ పరీక్ష జరిపి మెదడుకు రక్త ప్రసరణ నిలిచి పోయినదని నిర్ధారించి ఆమెని వెంటిలేటర్ మీద ఉంచి మూడు రోజులు పరిశీలించగా ఎటువంటి పురోగతి లేదని డాక్టర్లు నిర్ధారించి బ్రెయిన్ డెడ్ గా నిర్ణయంచారు . ఈ విషయాలను పేషెంట్ కుటుంబసభ్యులుకు తెలుపగా అవయవదానం చేయడానికి ముందుకు రావడంతో అపోలో హాస్పిటల్స్ యాజమాన్యం వైద్యులు గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ జీవన్దాన్ వారికీ తెలియపరచడం జరిగింది. జీవన్దాన్ వైద్యులు చైర్మన్ డాక్టర్. రాంబాబు జీవన్దాన్ ద్వారా ఒక కిడ్నీ అపోలో హాస్పిటల్స్ కాకినాడ వారికీ కేటాయించి రెండవ కిడ్నీ ని విశాఖపట్నం ఎం జి ఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ లివర్ అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం కు కేటాయించ బడినవి. 30వ తారీఖున రాత్రి 10 గంటలకు అవయవ దానం సర్జరీ ప్రారంభించి ఒక కిడ్నీ తీసి రాత్రి పన్నెండు గంటలకు విశాఖపట్నం ఎం జి ఎం సెవెన్ హిల్స్ కు పంపించడం జరిగింది.లివర్ అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం కు పంపించడం జరిగింది. రెండవ కిడ్నీ అపోలో హాస్పిటల్స్ కాకినాడ నందు మరొక కిడ్నీ పనిచేయనివారికి అమర్చడం జరిగిందని తెలిపారు.ఈ ఆపరేషన్ డాక్టర్ జి. వి. రావు అబ్డోమినల్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ ఆధ్వర్యంలో డాక్టర్ కరుణాకర్ రెడ్డి యూరోలాజిస్ట్ డాక్టర్ అనిల్ నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ శర్మిష‘ పాణిగ్రాహి అనే ఆస్తేషియా డాక్టర్ సందీప్ అనే ఆస్తేషియా మెడికల్ డైరెక్టర్



డాక్టర్ ఛటర్జీ విజయవంతంగా ఈ అవయవాలను తీయడం అపోలో నందు ఒక కిడ్నీ వేరొకరికి అమర్చడం విజయవంతంగా నిర్వహించడంతో అపోలో సి ఓ ఓ డాక్టర్ గణేష్ ఆడికి డాక్టర్లును నర్సింగ్ హాస్పిటల్ సిబ్బందిని అభినందించారని తెలియచేయుచున్నాము.ఈ అవయవాలను విశాఖపట్నం చేర్చుటకు జిల్లా పోలీస్ ఎస్. పి. జి బింధుమాధవ్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి అవయవాలు వేగంగా చేర్చుటకు సహకరించారని తెలియ చేయుటకు సంతోషించుచున్నాము. ఈ పేషెంట్ మేడపాటి పద్మజ కళ్ళను కూడా బాదాం ఐ బ్యాంకుకు ఇవ్వడం జరిగింది.పేషెంట్ పద్మజ భర్తను కుమారుడు కుమార్తెను అవయవదానం చేసినందుకు అపోలో సి ఓ ఓ డాక్టర్ ఏ. ఏ గణేష్ అపోలో డాక్టర్స్ బృందం సిబ్బంది ఈ సిద్దం ఈఅపోలో డాక్టర్స్ బ ృందం సిబ్బంది ఈ సందర్భంగా అభినందించారు. ప్రజలకు అవయవ దానంపై అవగాహన కల్పించేందుకు క ృషి చేయాలని కాకినాడ అపోలో ఆపరేటింగ్ ఆఫీసర్ ఏ గణేష్ విజ్ఞప్తి చేశారు.